RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ 05 జూన్ 2026 శుక్రవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:22 | సంచిక:5

# గుడ్డెం దొడ్డి పంపుహౌస్ ను పరిశీలించిన ముఖ్యమంత్రి

**జిల్లా ప్రాజెక్టులపై ఫోటో ఎగ్జిబిషన్, పీపిటి ప్రజెంటేషన్.**

**సీఎం పర్యటనకు భారీ బందోబస్తు.**







జూరాల ప్రాజెక్టు బ్యాక్ వాటర్ ద్వారా చేపట్టిన జవహర్ నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన గుడ్డెం దొడ్డి జలాశయం సామర్థ్యాన్ని 11 లేదా15 టీఎంసీలకు పెంచాలని స్థానిక ప్రజా ప్రతినిధులు, ఇరిగేషన్ శాఖ అధికారుల ప్రతిపాదనల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం పంపు హౌస్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ అధికారులు ముఖ్యమంత్రికి జిల్లాకు అవసరమైన నీటి వనరుల సామర్థ్యం పెంపునకు అవసరమైన ప్రతిపాదనలను వివరించారు. ముఖ్యంగా గూడెం దొడ్డి ప్రాజెక్టు 15 టిఎంసిలకు పెంచడం, ర్యాలంపాడు సీపేజీ సమస్యను పరిష్కరించి నాలుగు టీఎంసీల నీటి స్టోరేజ్ నిలువ చేసే విధంగా చర్యలు చేపట్టాల్సి ఉందని అలాగే మల్లమ్మ కుంట భూసేకరణ పనులను చేపట్టాల్సిందని తెలియజేశారు.

ఈ సందర్భంగా ధరూర్ మండలంలోని గుడ్డెం దొడ్డి రిజర్వాయర్ వద్ద ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్ద గురువారం సాయంత్రం 4:30 ప్రాంతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఎస్పీ శ్రీనివాసరావు, గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, తదితరులు బొకేలు, మొక్కలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. అక్కడి నుంచి సీఎం రోడ్డు మార్గంలో జవహర్ నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన స్టేజ్1 గుడ్డెం దొడ్డి పంపు హౌస్ వద్దకు చేరుకొని మంత్రులతో కలిసి జోగులాంబ గద్వాల జిల్లాలోని నీటి పారుదల ప్రాజెక్టులపై పిపిటి ద్వారా సమీక్ష నిర్వహించారు. అంతకుముందు జిల్లా ప్రాజెక్టుల గురించి ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను తిలకించారు. అనంతరం తిరిగి వెళ్లే సమయంలో సీఎం కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులకు, మీడియా ప్రతినిధులకు అభివాదం చేస్తూ కరచాలనం చేశారు. ఈ సందర్భంగా అభిమానులు సీఎంకు పుష్పగుచ్చాలు, శాలువాలు, జ్ఞాపికలు అందజేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట భద్రత చర్యలతో పాటు, పకడ్బందీ ఏర్పాట్లు చేసి స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారుల సహకారం, సమన్వయంతో ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసినట్లు గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు.

ఈ కార్యక్రమంలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, పశు సంవర్ధక, మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, కర్నాటక మంత్రి బోసురాజు, గద్వాల, అలంపూర్ శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, విజయుడు, రాష్ట్ర వాల్మీకి అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప, గొర్రెలు, మేకలు అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ సరిత, అదనపు కలెక్టర్ మధుమోహన్, ఆర్డీవో శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, డీసీసీ అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ సీఈ రహీముద్దీన్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, నేతలు, తదితరులు పాల్గొన్నారు.





**నారాయణపేట జిల్లా ప్రజాబలం ప్రతినిధి:**
మక్తల్ లో సీఎం రేవంత్ రెడ్డికి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి స్వాగతం పలుకుతున్న నారాయణపేట జిల్లా కలెక్టర్ సీహెచ్ ప్రియాంక

## రాజ్యసభ ఎన్నికలు.. అభ్యర్థులను ప్రకటించిన బీజేపీ



రాజ్యసభ ఎన్నికలు, ఒడిశా ఉప ఎన్నికకు సంబంధించి బీజేపీ తన అభ్యర్థుల జాబితాను గురువారం ప్రకటించింది. మొత్తం 11 మంది అభ్యర్థులతో జాబితాను ప్రకటించింది.

జూన్ 18న ఎగువ సభకు ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఈ రాష్ట్రాల్లో బీజేపీకి మెజారిటీ ఉన్న నేపథ్యంలో అభ్యర్థుల విజయం నల్లేరు మీద నడకే అని విశ్లేషకులు అంటున్నారు. 245 సభ్యులున్న రాజ్యసభలో ఎన్డీయే కూటమి సంఖ్యా బలం 148కాగా, బీజేపీ ఎంపీలు 113 మంది ఉన్నారు.

ఇక రాజ్యసభ ఎంపీలు హర్దీప్ సింగ్ పురీ, దినేశ్ శర్మ, అరుణ్ సింగ్, ప్రొఫెసర్ రామ్ గోపాల్ యాదవ్‌ల పదవీ కాలంలో కూడా నవంబర్‌లో పూర్తికానుంది.

## తెలంగాణ ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ కి మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభ కు అవకాశం ఇవ్వడం టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు.



7 రాజ్య సభ స్థానాలకు అధిష్టానం పార్టీ క్రమశిక్షణ, నిబద్ధత, సీనియారిటీ గల నాయకులను ఎంపిక చేసిందని అన్నారు.

పార్టీ లో చిత్తశుద్ధితో పని చేసే నాయకులకు తప్పకుండా గుర్తింపు లభిస్తుందని ఆయన అన్నారు..

ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే కి మరోసారి అవకాశం ఇవ్వడం, పవన్ ఖెరా, ప్రవీణ్ చక్రవర్తి, ప్రణవ్ ఝూ నీరజ్ లకు అవకాశం ఇవ్వడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఏడుగురు రాజ్యసభ అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు..

## సాలార్ జంగ్ మ్యూజియం ఆధునీకరణ, విస్తరణకు ప్రభుత్వ రంగ సంస్థలు సహకరించాలి : ప్రభుత్వ రంగ సంస్థల ప్రతినిధులను కోరిన గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా



హైదరాబాద్, జూన్ 4, 2026:ప్లాటినం జూబ్లీ ఉత్సవాల నేపథ్యంలో సాలార్ జంగ్ మ్యూజియం ఆధునీకరణ, విస్తరణకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్న దృష్ట్యా, ప్రభుత్వ రంగ సంస్థలు తమవంతు సహకారం అందించాలని గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా అధికారులను కోరారు.ఈ నెల 14 నుంచి వారం రోజుల పాటు సాలార్ జంగ్ మ్యూజియం ప్లాటినం జూబ్లీ ఉత్సవాలు నిర్వహించనున్న నేపథ్యంలో సాలార్ జంగ్ మ్యూజియం చైర్మన్‌గా ఉన్న గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా, గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ దాన కిషోర్, సంయుక్త కార్యదర్శి శ్రీ శశికిరణ్ చారితో కలిసి గురువారం సాయంత్రం లోక్ భవన్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల

మిగతా 2లో

# రిజిస్ట్రేషన్ జరిగిన అసైన్డ్‌భూములను నిషేదిత జాబితలలో పెట్టాం



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**
హైదరాబాద్:- తెలంగాణ ప్రజలకు వేగవంతంగా పారదర్శకంగా అత్యుత్తమ సేవలు అందించాలనే లక్ష్యంతో రెవెన్యూ వ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

గచ్చిబౌలిలోని తాలిమ్ లో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్టర్ కార్యాలయ నిర్మాణ పనులను గురువారం నాడు మంత్రి పరిశీలించారు. అంతకుముందు సచివాలయంలో తనను కలిసిన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ చార్జీలను పెంచే ఆలోచన ఈ ప్రభుత్వానికి ఏమాత్రం లేదని మంత్రిస్పష్టంచేశారు. గత బీ.ఆర్.ఎస్. ప్రభుత్వం 6 శాతం నుంచి 7.5 శాతానికి పెంచింది. ఒక్క శాతం పెంచిన కూడా వేల కోట్ల రూపాయల భారం ప్రజలపై పడుతుందనే ఆలోచనతో ప్రజాకోణంలో నిర్ణయం తీసుకొని వాస్తవానికి దగ్గరగా శాస్త్రీయ పద్ధతిలో భూముల విలువలను సవరించామని తెలిపారు. ఎలాంటి అక్రమాలకు తావు ఇవ్వకూడదన్న ఆలోచనతో సబ్ రిజిస్ట్రార్ ల అధికారాలను కుదించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాలల్లో వ్యవసాయ భూముల విలువ ఎకరానికి కనీసం 2.75 లక్షలుగా నిర్ణయించామని, మున్సిపల్ కార్పొరేషన్ లలో ఎకరానికి 5 లక్షలుగా, హెచ్.యం.డి.ఏ. పరిధిలో 10 లక్షలుగా, ఓ.ఆర్.ఆర్. పరిధిలో 15 లక్షలుగా నిర్ణయించడం జరిగిందన్నారు. సవరించిన భూములు విలువలపై ఎక్కువ తక్కువలుంటే సమీక్షిస్తామని తెలిపారు. సవరించిన భూముల విలువలు, సందేహాలు ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1800 599 4788, వాట్స్ యాప్ నెంబర్ 8247619983 నెంబర్లకు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.

మిగతా 2లో

ప్రజాబలం

05 జూన్ 2026 శుక్రవారం

# నై.. నై.. రుతుపవనాలు

:దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక వంటిది. నైరుతి రుతుపవన కాలం.జూన్ 1వ తేదీ వచ్చింది అంటే చాలు, కేరళ తీరాన్ని వర్షాలు పలకరిస్తాయి. తద్వారా దేశవ్యాప్తంగా వ్యవసాయ పనులు ఊపందుకుంటాయని అందరూ ఆశిస్తారు. అయితే 2026 సీజన్‌లో నైరుతి రుతుపవనాల రాక కోసం కొంత జాప్యం చోటు చేసుకుంది. ముందుగా అంచనా వేసినట్టుగా జూన్ 1న ఇవి కేరళను తాకలేకపోయాయి. వాతావరణ పరిస్థితుల అనుకూలించకపోవడంతో ఇవి ప్రస్తుతం ఉన్నచోటే స్తబ్ధుగా నిలిచిపోయాయి. సాధారణంగా జూన్ 1వ తేదీ నాటికి కేరళ తీరాన్ని తాకాల్సిన రుతుపవనాలు, ఈ సారి ఆ లక్ష్యాన్ని చేరుకోవడంలో విఫలమయ్యాయి. ప్రస్తుతం ఇవి మార్గమధ్యలో నిలిచిపోయాయని భారత్ వాతావరణ శాఖ, ప్రైవేటు వాతావరణ సంస్థ స్కైమెట్ ధ్రువీకరించాయి. రుతుపవనాల ద్రోణి కదలికలు మందగించడమే దీనికి ప్రధాన కారణం. పూర్తిగా వ్యవసాయిక దేశం అయిన భారత్ లో వర్షాలే ఆధారం. ఎంతలా అంటే దేశ జీడీపీని ప్రభావితం చేసేటంతలా. గ్రామీణ ప్రాంతాలు దేశంలో నూటికి డెబ్బై శాతం ఉన్నాయి. దాంతో దేశ జాతీయ స్థూల ఆదాయం వృద్ధి చెందాలీ అంటే గ్రామీణ భారతం పచ్చగా ఉండాలి. అది ఎపుడు సాధ్యపడుతుంది అంటే భారీగా సమాయనుకూలంగా వానలు పడి పంటలు పండినపుడు. దేశంలో ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1న మొదలవుతుంది. కానీ దేశంలో అగ్రికల్చర్ ఇయర్ మాత్రం జూన్ లో స్టార్ట్ అవుతుంది. దానికి కారణం నైరుతు రుతు పవనాల రాక. ఈ రుతు పవనాలు ఎంత తొందరగా వస్తే అంత సంబరంగా ఏరువాక స్టార్ట్ అవుతుంది. దాంతో రైతాంగం సైతం సంబరాలు చేసుకుంటుంది. కానీ ఈసారి పరిస్థితి చూస్తే నైరుతి నై నై అంటోంది: సకాలంలో నైరుతి రుతు పవనాలు దేశంలోకి ప్రవేశించడం అంటే మే నెలాఖరు అన్న మాట. ఈ మేరకు భారత వాతావరణ విభాగం ఐఎండీ అయితే మొదట చెప్పింది మే 26న నైరుతి దేశంలో ఎంట్రీ ఇస్తుందని. కానీ ఆ డేట్ తప్పింది. ఆ తరువాత మే 30, 31 తేదీలు అన్నా కూడా అదీ జరగలేదు. జూన్ 1 లేదా 3 అని చెప్పినా ఇపుడు ఆ డేటూ మారింది. లేటెస్ట్ డేట్ ఏంటి అంటే జూన్ 8 తరువాత అని అంటున్నారు. అయితే అది కూడా అంత కన్ ఫర్మ్ అవునా కాదా అన్నది ఒక పెద్ద డౌట్. మరో వైపు చూస్తే ఈసారి నైరుతి ఆగమనం లేట్ అయినా వానలు కూడా చాలా తక్కువ పడతాయని దానికి కారణం నైరుతి బలహీనంగా ఉందని. ఈ వార్తలు అయితే రైతాంగాన్ని కాదు దేశ ఆర్థిక నిపుణులను కూడా షాక్ కి గురి చేస్తున్నాయి. ఈసారి వానలు తక్కువ పడితే ఆ ప్రతికూల పరిస్థితి ఎలా ఉంటుంది అనే అంతా ఆలోచిస్తున్నారు. ఈసారి తేలిక పాటి వానలే పడతాయంటే వ్యవసాయం సంగతి ఏమిటి అన్నది కూడా మరో చింతగా మారుతోంది. భారత్ లో నైరుతి ఎంట్రీకి గేట్ వే కేరళం రాష్ట్రం. అక్కడ నుంచే మెల్లగా దేశంలోకి ప్రవేశించి మొత్తం దేశమంతా కొద్ది కాలంలోనే సర్దుకుని భారీ వానలు కురుస్తాయి. అలా వర్షాకాలం సీజన్ స్టార్ట్ అయి సెప్టెంబర్ నెలాఖరు వరకూ కొనసాగుతుంది. అయితే ప్రస్తుతం కేరళంలో కొన్ని ప్రంతాలలో వర్షాలు పడుతున్నాయి కానీ నైరుతి ఆరంభ సూచిన అది కాదని ఐఎండీ చెబుతోంది. నైరుతి రాకను గుర్తించాలంటే కొన్ని ప్రమాణాలు ఉన్నాయి. కేరళంలోని ఈ సీజన్ లో ఏకంగా అరవై శాతం పైగా వానలు పడితే నైరుతి ఎంటర్ అయినట్లుగా భావిస్తారు. అలాగే అరేబియా సముద్రం నుంచి పశ్చిమ దిశగా వీచే గాలులు ఆ నిర్దిష్ట వేగాన్ని అందుకోవాల్సి ఉంటుంది. ఆ మీదట ఆయా ప్రాంతమంతా తగినన్ని మేఘాలు విస్తరించి ఉండాలి. ఇవన్నీ నైరుతి రుతు పవనాల ఆగమాన్ని సూచిస్తాయి. ప్రస్తుతం అయితే కేరళం రాష్ట్రంలో కొన్ని చోట్ల వానలు పడుతున్నాయి. మేఘాలు విస్తరించి కూడా ఉన్నాయి. కానీ అసలైన ప్రమాణం అయిన అరేబియా సముద్రం నుంచి గాలులు వీయడం లేదని ఐఎండీ సైంటిస్టూ చెబుతున్నారు . ఈ మూడు ఒకేసారి కలసి ఉంటేనే నైరుతి పవనాల సీజన్ స్టార్ట్ అయినట్లు. అపుడు వర్షాకాలం వచ్చినట్లుగా చెబుతారు. ఇక ఈసారి పూర్తి స్థాయి వానలు కురిసే అవకాశాలు కూడా తక్కువ అని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. దానికి ఎల్ నినో ప్రభావం కారణం అని స్పష్టం చేస్తున్నారు. దాని వల్ల గత ఏడాది కంటే ఈసారి తక్కువ వానలు పడతాయని వాటితోనే సర్దుకోవాల్సి ఉంటుందని అంటున్నారు. నైరుతి రుతు పవనాలు ఆలస్యమైనా లేదా ఎంట్రీ ఇచ్చినా బలహీనం కావడం వెనక ఎల్ నినో ప్రభావం గట్టిగా ఉంటుందని అంటున్నారు. ఈ విధంగా వర్షాభావ పరిస్థితులు కనుక ఉంటే ఇది దేశ ఆర్థిక వ్యవస్థ మీద కూడా పెను ప్రభావం చూపిస్తుందని అంటున్నారు.

ఈ జాప్యాన్ని ప్రధాన కారణం ఏంటంటే... అరేబియా సముద్రం, బంగాళాఖాతంలో ఏర్పడిన పరిస్థితులే. ఈ రెండు కూడా రుతుపవనాల పురోగతికి ఆటంకం కలిగిస్తున్నాయి. పశ్చిమ దిశ నుంచి వీచే గాలులు రుతుపవనాలను కేరళ తీరం వైపు నెట్టడంలో సహాయపడాలి కానీ ప్రస్తుతం గాలి దిశ, వేగం ఇందుకు అనుకూలంగా లేవు. అయితే ఈ ఆలస్యానికి రాబోయే ఎల్‌నినో ప్రభావానికి ఎలాంటి సంబంధం లేదని స్కైమెట్ వాతావరణ, వాతావరణ మార్పుల విభాగంలో వైఎస్ ప్రెసిడెంట్ మహేష్ స్పష్టం చేశారు. రుతుపవనాలు కేవలం భారత్ పరిసరాల్లోని వాతావరణ వ్యవస్థలపైనే ఆధారపడి కేవలం భారత్ పరిసరాల్లోని వాతావరణ వ్యవస్థపైనే ఆధారపడి ఉంటాయని ఆయన వివరించారు. కేరళలోని రుతుపవనాలు ప్రవేశించాయని చెప్పడానికి కొన్ని కచ్చితమైన నియమాలు ఉన్నాయి. అవి పూర్తి అయితేనే అధికారికంగా రుతుపవనాల రాకను ప్రకటిస్తారు. కేరళ, కర్ణాటక, లక్ష్యద్వీప్‌లోని సుమారు 60 శాతం వాతావరణ కేంద్రాల్లో వరుసగా రెండు రోజులపాటు కనీసం 2.5 మి.మి. వర్షపాతం నమోదు కావాలి. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ పరిమితి ఇంకా నెరవేరలేదు. అందుకే అధికారిక ప్రకటన వెలువడలేదు. ప్రస్తుతానికి రుతుపవనాలు ఆగిపోయినప్పటికీ , ఆశాజనకమైన వార్త కూడా ఉంది. స్కైమెట్ అంచనాల ప్రకారం రాబోయే గురువారం లేదా శుక్రవారం నాటికి రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకే అవకాశం ఉంది. వచ్చే 3-4 రోజుల్లో అరేబియా సముద్రంలోని మిగిలిన ప్రాంతాలు, బంగళాఖాతంలోని మెజారిటీ ప్రాంతాలు, కేరళ, తమిళనాడులోని కొన్ని ప్రాంతాలకు ఇవి విస్తరించడానికి పరిస్థితులు అనుకూలంగా మారుతున్నాయి. పరిస్థితిని సమీక్షిస్తున్న ఐఎండీ త్వరలోనే రుతుపవనాల రాకపై సవరించిన తేదీని ప్రకటించే అవకాశం ఉంది. భారత్‌లో రుతుపవనాలకు కేరళ ప్రవేశ ద్వార లాంటిది. ఇక్కడికి రుతుపవనాలు చేరిన తర్వాతే దేశవ్యాప్తంగా వర్షాలు విస్తరిస్తాయి. వర్షాలపైనే దేశంలోని సుమారు 70 శాతం సాగు భూమి ఆధారపడి ఉంది. రుతుపవనాలు ఆలస్యమైతే విత్తనాలు వేయడం ఆలస్యమవుతుంది. అది ఆహార ద్రవ్యోల్బణంపై ప్రభావం చూపుతుంది. అయితే కొన్ని రోజుల జాప్యం సర్వసాధారణమేనని, రుతుపవనాలు పుంజుకుంటే ఆ తర్వాత వర్షపాతం సాధారణంగానే ఉండొచ్చని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు.

# రిజిస్ట్రేషన్ జరిగిన అసైన్డ్ భూములను నిషేదిత జాబితలలో పెట్టాం

**ప్రజలకు అత్యుత్తమ సేవలే లక్ష్యంగా**

**రెవెన్యూ వ్యవస్థలో సమూల మార్పులు**

**కార్పొరేట్ స్థాయిలో ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్టార్ కార్యాలయాలు**

**ఇప్పటికే నాలుగు ఇంటిగ్రేటెడ్ భవనాలకు శంకుస్థాపన**

**రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచే ప్రసక్తే లేదు**

**సందేహాల కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1800 599 4788**

**వాట్స్ యాప్ నెంబర్ 8247619983**

**మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

మొదటి పేజీ తరువాయి

ఏ ఫైల్ పై గుడ్డిగా సంతకం పెట్టలేదు. నేను ఏ తప్పు చేయలేదు.

మంత్రుల శాఖాల మార్పుపై విలేఖరులు అడిగిన ప్రశ్నకు మంత్రి స్పందిస్తూ "తాను సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తిని. దేవుడి దయతో ఇంతవరకు వచ్చాను. నాకు ఏ శాఖ ఇచ్చినా మనస్ఫూర్తిగా పనిచేస్తాను. నేను ఏ తప్పు చేయలేదు. తప్పు చేసే వ్యక్తిని కాను. ఏ ఫైల్ పై గుడ్డిగా సంతకం పెట్టలేదు. చట్ట ప్రకారం పనిచేస్తున్నాను. రెవెన్యూ శాఖలో అక్రమాలకు పాల్పడ్డవారిపై, ఎ.సి.బీ. ట్రాప్ అయిన వారిపై గత ప్రభుత్వంలో ఎలాంటి చర్యలు తీసుకోలేదు. విచారణ జరగకుండా తప్పు చేసిన వారిని తప్పించే ప్రయత్నం చేశారు. మూడు, నాలుగు సంవత్సరాలపాటు ఫైళ్లను తొక్కిపెట్టారు. నేను రెవెన్యూ శాఖ మంత్రిగా భాద్యతలు స్వీకరించినప్పటి నుంచి ఇప్పటి వరకు దాదాపు 3,500 ఫైళ్లను క్లియర్ చేసాను. తప్పు చేసిన వారికి శిక్ష పడే విధంగా నిర్ణయాలు తీసుకున్నాను. ఎవర్ని క్షమించలేదు, ఉపేక్షించలేదు. శాసన మండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు 10 సంవత్సరాలు గడిచిన కూడా ఆ నాటి ప్రభుత్వంలో కనీసం జవాబులు ఇవ్వలేదు. అడిగిన సభ్యుల పదవి కాలం కూడా ముగిసింది. ఇటీవల అన్నీ ఫైళ్లను క్లియర్ చేశాను. గత ప్రభుత్వంలో రిజిస్ట్రేషన్ జరిగిన అసైన్డ్ భూములను ఇప్పుడు నిషేదిత జాబితాలో పెట్టడం జరిగింది. భూములకు సంబంధించిన ప్రతీ డాక్యుమెంట్ ను డిజిటలైజేషన్ చేస్తాం.

ఫ్యూచర్ సిటీ రద్దుచేయడం సాధ్యంకాదు. ఫ్యూచర్ సిటీ లో లాండ్స్ ఫ్రీ గా ఇవ్వడం లేదు. రద్దు చేస్తే ప్రభుత్వం డబ్బు తిరిగి ఇవ్వవలసి ఉంటుంది. ఇది సాధ్యమయ్యే పనికాదు.

ప్రజలకు పారదర్శకమైన, అవినీతి రహిత సేవలు అందించేందుకు స్టాంప్స్ & రిజిస్ట్రేషన్స్ శాఖలో విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చాం. స్లాట్ బుకింగ్ విధానం ద్వారా సమయాన్ని ఆదా చేయడమే కాకుండా అత్యాధునిక సమీకృత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను నిర్మిస్తున్నాం.



మొదటి దశ లో ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 13 క్లష్టర్‌లుగా విభజించి ప్రభుత్వంపై ఎలాంటి ఆర్థిక భారం పడకుండా ప్రైవేటు నిర్మాణ రంగ సంస్థలతో నిర్మిస్తున్నాం. నిర్మాణంతో పాటు ఐదు సంవత్సరాల నిర్వహణా బాధ్యతను కూడా ఆ సంస్థలకే అప్పగించాం. మూడు నుంచి ఐదు ఎకరాల స్థలంలో కార్యాలయాలను ఏర్పాటు చేస్తున్నాం. వివాహ రిజిస్ట్రేషన్ల కోసం మినీ మ్యారేజీ హాల్, గర్భిణీలకు, వృద్ధులకు ప్రత్యేక వసతులు, విశాలమైన వెయిటింగ్ ఏరియా మహిళల కోసం ఫీడింగ్ రూమ్, చిన్నపిల్లల కోసం క్రెచ్, వృద్ధులు, దివ్యాంగుల కోసం ఆధునిక లిఫ్ట్ సౌకర్యం తదితరాలను ఏర్పాటు చేస్తున్నాం. ఇప్పటికే నాలుగు ఇంటిగ్రేటెడ్ భవానలకు శంకుస్థాపన చేసుకొని పనులు ప్రారంభించాం. ఈ గచ్చిబౌలి లో నిర్మిస్తున్న భావనాన్ని డిసెంబర్ లోగా అందుబాటులోకి తీసుకోస్తాం. ఒకటి, రెండు రోజుల్లో కోహెడలో శంకుస్థాపన చేయబోతున్నాం. రెండవ విడతలో జిల్లా కేంద్రాల్లో ఇంటిగ్రేటెడ్ భవనాలను నిర్మిస్తాం.

మొదటి విడత ఇందిరమ్మ ఇండ్ల పథకం విజయమంతమైది. నిరుపేదల స్వంత ఇంటి కలలను తీర్చే అవకాశం నాకు దక్కింది. ఇది నాకు చాలా తృప్తినిచ్చింది. ప్రారంభంలో ఎన్ని వత్తిడిలు వచ్చినా కూడా వెనుకకు తగ్గలేదు. దాని ఫలితమే ఇప్పుడు కనిపిస్తుంది.

నోట్: గచ్చిబౌలిలోని తాలిమ్ లో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్టర్ కార్యాలయం పనులను పరిశీలిస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి.

# సాలార్ జంగ్ మ్యూజియం ఆధునీకరణ, విస్తరణకు ప్రభుత్వ రంగ సంస్థలు సహకరించాలి : ప్రభుత్వ రంగ సంస్థల ప్రతినిధులను కోరిన గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా

**-- ఈ నెల 14 నుంచి వారం రోజుల పాటు సాలార్ జంగ్ మ్యూజియం ప్లాటినం జూబ్లీ ఉత్సవాలు**

**-- ప్లాటినం జూబ్లీ ఉత్సవాల నేపథ్యంలో ప్రభుత్వ రంగ సంస్థల ప్రతినిధులతో లోక్ భవన్ లో గవర్నర్ సమావేశం.**

**-- రానున్న ఐదేళ్లలో సమగ్ర అభివృద్ధి కార్యాచరణ ప్రణాళికను వివరించిన సాలార్ జంగ్ మ్యూజియం అధికారులు**

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ, నవాబ్ మీర్ యూసుఫ్ అలీ ఖాన్ సాలార్ జంగ్-××× జయంతి సందర్భంగా జూన్ 14 నుంచి 21 వరకు వారం రోజులపాటు ప్లాటినం జూబ్లీ ఉత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఉత్సవాల్లో ప్రత్యేక ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యా కార్యక్రమాలు, ప్రచురణలు, అవగాహన కార్యక్రమాలు, ప్రజా భాగస్వామ్య కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

అలాగే, మ్యూజియం 75 సంవత్సరాల ప్రస్థానాన్ని పురస్కరించుకుని రానున్న ఐదేళ్లలో దాన్ని మరింత ఆధునికంగా, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.

మ్యూజియం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహకరిస్తుందని అన్నారు.

ఈ క్రమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు కూడా తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధుల ద్వారా మ్యూజియం ఆధునీకరణ, విస్తరణ కార్యక్రమాలకు సహకరించాలని గవర్నర్ కోరారు.

గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం దాన కిషోర్ మాట్లాడుతూ....

రాష్ట్ర ప్రభుత్వం మూసి అభివృద్ధి సుందరికరణకు చర్యలు చేపడుతుందన్నారు. ప్రస్తుత హైకోర్టు, సాలార్జంగ్ మ్యూజియం , ఉస్మానియా హాస్పిటల్ అనుకోని హెరిటేజ్ కారిడారిగా తీర్చే తిదేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తుందన్నారు.

ఈ నేపథ్యంలో సాలార్జంగ్ మ్యూజియం అభివృద్ధికి తమవంతుగా ప్రభుత్వ రంగ సంస్థల సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

గవర్నర్ విజ్ఞప్తికి ప్రభుత్వ రంగ సంస్థల ప్రతినిధులు సానుకూలంగా స్పందించారు. సాలార్ జంగ్ మ్యూజియం ఆధునీకరణ, విస్తరణ కార్యక్రమాలలో తాము కూడా భాగస్వామ్యం అవుతామని తెలిపారు.



సమావేశంలో సాలార్ జంగ్ మ్యూజియం అధికారులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా భవిష్యత్ అభివృద్ధి కార్యాచరణను వివరించారు. రాబోయే ఐదేళ్లలో రూ.25 కోట్ల నుంచి రూ.35 కోట్ల వ్యయంతో మ్యూజియంలోని గ్యాలరీలు, నిల్వ సదుపాయాలు, పరిరక్షణ వ్యవస్థలను మెరుగుపరచనున్నట్లు తెలిపారు.

గ్యాలరీల అభివృద్ధితో పాటు విద్యా కార్యక్రమాల విస్తరణ, కన్జర్వేషన్ ల్యాబొరేటరీల ఆధునీకరణ, సందర్శకుల సేవల మెరుగుదల, ఆధునిక సౌకర్యాల కల్పన వంటి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు.

అదేవిధంగా, తెలంగాణ చారిత్రక, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించే ప్రత్యేక 'తెలంగాణ హెరిటేజ్ వింగ్'ను రూ.85 కోట్ల అంచనా వ్యయంతో ఏర్పాటు చేయాలని ప్రతిపాదించినట్లు అధికారులు తెలిపారు.

సమావేశంలో భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (బీడీఎల్) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వినోద్ కుమార్ , ఎన్ఎండీసీ జెనరల్ మేనేజర్ పి జయ ప్రకాశ్, హడ్కో రీజినల్ చీఫ్ పి సుభాష్ రెడ్డి, ఎన్‌టీపీసీ ఏజీఎం అఖిల్, పవర్‌గ్రిడ్ సిజిఎం దోమ్మన్ యాదవ్ , హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హాల్) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రామ్ మోహన్ రావు, గెయిల్ జోనల్ సీజీఎం దేవ్ కాంత్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సి జి ఎం ఆపరేషన్ సూరజ్ పట్నాయక్, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ ప్రతినిధి టోనెస్ చతుర్వేది, హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ సీజిఎం సుశీల్ కుమార్ రాయ్ తదితర సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# తెరపైకి నీటి కుంటలు

నిజామాబాద్, జూన్ 4 ,12 లక్షల లీటర్ల నిల్వ.. 20 మీటర్ల వెడల్పు.. 20 మీటర్ల పొడవు.. 3 మీటర్ల లోతుతో నీటి కుంట నిర్మించుకుంటే సుమారు 12 లక్షల లీటర్ల నీరు నిల్వ చేసుకోవచ్చు. ఇందుకు ఉద్యానశాఖ 50 శాతం రాయితీ ఇస్తోంది. కష్టకాలంలో బిందు సేద్యం ద్వారా పంటలకు నీటి తడులు అందించొచ్చు. తద్వారా దిగుబడులు పెంచుకోవచ్చు. బోరు బావులపై భారాన్ని తగ్గించొచ్చు. సిల్పాలిన్ షీట్తో కుంటకు లైనింగ్ చేసుకోవడం ద్వారా నీటి లీకేజీని అరికట్ ఎక్కువ రోజులు నిల్వ ఉండేలా చేసుకోవచ్చు.ఖరీఫ్ పంటల సాగుకు ఇంకా సమయం ఉన్నందున రైతులు వెంటనే నీటి కుంటలు తవ్వుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. వర్షాధారంగా పంటలు పండించే మెట్ట ప్రాంతాల్లో ఇవి కీలకంగా ఉంటాయని చెబుతున్నారు. పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు, మిరప, పసుపు ఇలా... దీర్ఘకాలం సాగులో ఉండే ఈ పంటలకు నీటి తడులు తరచూ అందించాల్సి ఉంటుంది. చాలాచోట్ల నీటి వనరులు అందుబాటులో లేని కారణంగా కొంతమంది రైతులు ఉద్యాన పంటల సాగులో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

# గుంతల రోడ్లకు మరమ్మతులు చేపట్టండి

## ప్రజా సమస్యలపై దృష్టి పెట్టండి



హైద్రాబాద్ (బడంగుపేట) జూన్ 4 యూ1× గుంతల రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని,ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని డిమాండ్ చేస్తూ బిజెపి రాష్ట్ర నేత కోలన్ శంకర్ రెడ్డి నేతృత్వం లో ప్రతి నిధుల బృందం జోనల్ కమిషనర్ చంద్రకళను కలిసి వినతి పత్రం సమర్పించారు. అనంతరం కోలన్ శంకర్ రెడ్డి మీడియా తో మాట్లాడుతూ జోనల్ లో రోడ్లన్ని గుంతలు గుంతలు గా మారి ప్రజలకు ఇబ్బంది కరంగామారాయన్నారు.వెంటనే రోడ్లు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ లోని బడంగుపేట సర్కిల్ పరిధిలోని 60 వ డివిజన్ లో దాతునగర్, సాయి గణేష్ నగర్, సుభాష్ చంద్రబోస్ కాలనీ, సాయి కృప కాలనీ, జయభారత్ నగర్ ఆఫీసర్స్ కాలనీ లలోని గుంతలు గుంతలు గా మారిన రోడ్లు మరమ్మతులు చేయాలని, పార్క్ ఏరియా లో పండగల ఉత్సవాల కొరకు షెడ్ నిర్మాణం చేపట్టాలని , వీధి దీపాలు ఏర్పాటు, దోమల నివారణకు ఫాగ్ చేయాలని, తదితర అభివృద్ధి పనులు చేపట్టాలని కోరుతూ ఎంపీ ఈటల రాజేందర్ ఇచ్చిన వినతి పత్రాన్ని శంసాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళ గారికి అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు సత్యప్రకాష్ జీ, గంగవరం సురేష్, జై కాంత్ గుప్తా, దినేష్ , తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఇకపై సరికొత్త పరిమాణాల్లో 150ml , 200mlమద్యం సీసాలు




హైదరాబాద్ జూన్ 4 : రాష్ట్ర ఎక్సైజ్ శాఖ తీసుకున్న సరికొత్త నిర్ణయంతో మద్యం ప్రియులకు మంచి కిక్కు ఇచ్చింది. రాష్ట్రంలో ఇకపై సరికొత్త పరిమాణాల్లో 150ml (మిల్లీలీటర్లు), 200mlమద్యం సీసాలు కూడా మార్కెట్లోకి అందుబాటులోకి రానున్నాయి. ఇప్పటివరకు ఉన్న నిబంధనల ప్రకారం కాకుండా, ఈ కొత్త సైజుల్లో మద్యం సీసాలను తయారు చేసేందుకు అనుమతి ఇవ్వాలంటూ పలు ప్రముఖ లిక్కర్ తయారీ కంపెనీలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయి. కంపెనీల అభ్యర్థనను పరిశీలించిన ఎక్సైజ్ శాఖ, పాత రూల్స్ను సవరిస్తూ తాజాగా అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.

ధరల విధానంలో మార్పు లేదు

ఈ నూతన ఉత్తర్వులలో భాగంగా, కొత్త పరిమాణాల్లో వచ్చే మద్యం బాటిళ్లకు సంబంధించి ఒక కేసులో (బాక్స్) ఖచ్చితంగా ఎన్ని సీసాలు ఉండాలి అనే ప్యాకింగ్ నిబంధనలను కూడా ఎక్సైజ్ శాఖ స్పష్టంగా ఖరారు చేసింది. అయితే, కొత్త

సైజుల్లో మద్యం వస్తున్నప్పటికీ ధరల విషయంలో ఎలాంటి అదనపు మార్పులు ఉండబోవని.. ప్రస్తుతం మార్కెట్లో అమల్లో ఉన్న ధరల విధానమే ఈ కొత్త పరిమాణంలోని సీసాలకు వర్తించనుందని అధికారులు స్పష్టం చేశారు. కాగా, ప్ర స్తుతం ఆంధ్రప్రదేశ్లో 90ml, 180ml, 375ml, 750ml మరియు లీటర్ బాటిల్స్ విక్రయాలు సాగుతుండగా.. త్వరలోనే ఈ జాబితాలోకి 150ml, 200ml సీసాలు కూడా చేరనున్నాయి.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్




**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం జూన్ 4:**99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా, ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పర్యావరణ అవగాహన వాల్ పోస్టర్లను మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) శ్రీ ఫైజాన్ అహ్మద్, ఐఏఎస్ ఆవిష్కరించారు.

ఈ పర్యావరణ అవగాహన పోస్టర్లలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయాలు, అలాగే ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు--2026 ప్రకారం నాలుగు రకాల వ్యర్థాల వేరు చేయడం (సెగ్రిగేషన్) కోసం రంగుల వారీగా నిర్దేశించిన డస్ట్‌బిన్ల వినియోగం గురించి ప్రజలకు అవగాహన కల్పించే సందేశాలు పొందుపరచబడ్డాయి.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ సందేశాలను విస్తృతంగా ప్రజలకు చేరవేసే ఉద్దేశంతో, ఈ పోస్టర్లను కలెక్టరేట్‌తో పాటు జిల్లా పరిధిలోని అన్ని స్థానిక సంస్థల కార్యాలయాల నోటీస్ బోర్డులపై ప్రదర్శించాలని సంబంధిత అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో పర్యావరణ పరిరక్షణ పట్ల బాధ్యతాభావం పెంపొందించి, స్వచ్ఛమైన, హరితమైన మరియు స్థిరమైన పర్యావరణ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, మెద్చల్‌కు చెందిన పర్యావరణ ఇంజనీర్ శ్రీ బి. రాజేందర్ మరియు అసిస్టెంట్ ఎన్విరాన్‌మెంటల్ సైంటిస్ట్ శ్రీ జి. లింగయ్య పాల్గొన్నారు.

# ఉపమాక వెంకన్న ఆలయంలో భారీ చోరీ

అనకాపల్లి హోంమంత్రి ఇలాకాలోని శ్రీవారి ఆలయంలో దొంగతనం చోటు చేసుకుంది. పాయకరావుపేట ఉపమాక వెంకన్న ఆలయంలో భారీ చోరీ జరిగింది. ఆలయంలో గత అర్ధరాత్రి రెండు హుండీలు చోరీకు గురైయాయి. గత ఆరు సంవత్సరాలుగా అధికారులు బంగారం, వెండి ఆభరణాలు.. హుండీ ఆదాయాన్ని లెక్కించలుదని సమాచారం. విలువ సుమారు రూ.50 లక్షల వరకు నగదు ఉంటుందని అంచనా. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ఆలయ సిబ్బందిని విచారిస్తున్నారు. సిసి ఫుటేజ్ పరిశీలిస్తున్నారు.

# మహాలక్ష్మి పథకం జీరో టికెట్ అంశంలో ఉద్యోగాలు కోల్పోయిన కండక్టర్లను తిరిగి ఉద్యోగాలలోకి తీసుకోవాలి

## టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు డిమాండ్

హైద్రాబాద్ జూన్ 4 మహాలక్ష్మి పథకం జీరో టికెట్ అంశంలో ఉద్యోగాలు కోల్పోయిన కండక్టర్లను మానవతా దృక్పథం తో తిరిగి ఉద్యోగాలలోకి తీసుకోవాలని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులుబక్కని నర్సింహులు డిమాండ్ చేశారు.

గురువారం ఎన్‌టిఆర్ భవన్‌లో తెలుగుదేశం పార్టీ అనుబంధ సంస్థ టీఎన్‌టీయూసీ (తెలుగునాడు ట్రేడ్‌యూనియన్ కౌన్సిల్)–టీఎన్‌టీయూసీకి అనుబంధ సంస్థ ‘టీజీఆర్‌టీసీ కార్మికపరిషత్’ లో ఆర్‌టీసీ కార్మికులు చేరడం జరిగింది. ఈ సందర్భంగా పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు తెలుగుదేశం పార్టీ కండువాను కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు.



ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పొలిట్‌బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు మాట్లాడుతూ... ఆసియాలోనే అత్యద్భుతంగా హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్ ఆర్‌టీసీ బస్టాండ్‌ను ఎన్‌టిఆర్ నిర్మించారు. హైదరాబాద్‌లోని ఆర్‌టీసీ క్రాస్‌రోడ్‌లో ఉన్న ఆర్‌టీసీ అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ అయిన బస్‌భవన్‌ను అత్యంత ఆధునిక సౌకర్యాలతో చంద్రబాబు గారు ముఖ్యమంత్రి హయాంలో నిర్మించారు. ఆర్‌టీసీలో కండక్టర్లుగా మొట్టమొదటిసారిగా మహిళలకు చంద్రబాబు గారు అవకాశం కల్పించారు. తెలుగుదేశం పార్టీ హయాంలో ఆర్‌టీసీలో నియామకాలు జరిపి, ప్రమోషన్‌లు కల్పించి రిటైర్డ్ అయిన ఉద్యోగులకు రావాల్సిన అన్ని బకాయిలను సకాలంలో చెల్లించేవారు. ప్రస్తుత ఆర్‌టీసీలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను నియమించాలి. అలాగే ప్రమోషన్‌లను కూడా కల్పించాలి. మహాలక్ష్మి పథకంలో భాగంగా జీరో టికెట్ అంశంలో ఉద్యోగాలు కోల్పోయిన (రిమువల్) కండక్టర్లను మానవతా దృక్పథంతో తిరిగి వారిని ఉద్యోగాలలోకి తీసుకోవాలి. ఎలక్ట్రిక్ బస్సులను ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు ఆజ్మీరా రాజునాయక్, సూర్యదేవర లత, ఎబిఆర్ మోహన్‌రావు, జగదీష్, ఎం. శ్రీధర్, పి. వెంకటేష్, పి. శంకర్ తదితరులు పాల్గొన్నారు.

–తెలుగుదేశం ప్రకాశ్ రెడ్డి

# ఎరువుల కొనుగోళ్లలో డిజిటల్ విప్లవం

## FSS యాప్‌పై డీలర్లకు శిక్షణ

## జిల్లా వ్యవసాయ అధికారి చంద్రకళ



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం జూన్:**ఈరోజు అనగా 04.06.2026 నాడు శామీర్పేట్ మండలం అలియాబాద్ రైతువేదిక లో మండల ఎరువుల డీలర్ల కి కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కొత్త ఎరువుల అమ్మకాల యాప్ ఫీూా అప్ మీద శిక్షణ కార్యక్రమం ఇవ్వటం జరిగింది.ఇందులో డీలర్స్ కి రైతులు కి మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు కి ఈ కొత్త యాప్ మీద శిక్షణ ఇవ్వటం జరిగింది. తెలంగాణ లో ఈ ఫ ఫీూా అప్ ని మేడ్చల్ మల్కాజ్గిరి మరియు రంగా రెడ్డి జిల్లా లో అమలు అవుతుంది అనీ జిల్లా వ్యవసాయ అధికారి చంద్రకళ మాట్లాడుతూ రైతులు అందరూ ఈ కొత్త యాప్ ద్వారా నే అన్ని రకాల ఎరువులు కొనుగోలు చేయాలి అని వివరించారు.

ఇందులో శామీర్పేట్ వ్యవసాయ అధికారి రమేశ్, దుండిగల్ వ్యవసాయ అధికారి యాదగిరి, బాలానగర్ వ్యవసాయ అధికారి సాయి రమేష్ మరియు, ఉప్పల్ వ్యవసాయ ఆధికారి కృపాకర్ రెడ్డి మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు సుధీర్ కుమార్, శ్రీనాథ్ పాల్గొన్నారు.

# తెలంగాణ ఎవరు జాగీర్

హైదరాబాద్, జూన్ 4 తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సిద్ధించి పుష్కరం పూర్తయింది. అయినా ఇప్పటికీ తెలంగాణ అంశం, ఉద్యమం, సెంటిమెంట్ ప్రజల్లో రగులుతూనే ఉంది. రాజకీయ నేతలు దానిని రగిలిస్తూనే ఉన్నారు. తాజాగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, తెలంగాణ కాంగ్రెస్ నేతల మధ్య జరుగుతున్న మాటల యుద్ధంతో తెలంగాణ అంశం మరోమారు తెరపైకి వచ్చింది. రాష్ట్రం 12 ఏళ్లు గడిచినా, ఆ అస్తిత్వం ఇప్పటికీ రాజకీయ యుద్ధభూమిగా మారుతోంది. ఇటీవలి పవన్ కల్యాణ్?పొన్నం ప్రభాకర్ వాగ్వాదం ఈ వాస్తవాన్ని మరోసారి బయటపెట్టింది. తెలంగాణ ఏర్పాటు దినోత్సవం సమయంలో హైదరాబాద్‌లో ‘నవనిర్మాణ సభ’ నిర్వహించాలని పవన్ కల్యాణ్ ప్రకటించగా, మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా స్పందించారు. “తెలంగాణ మీ అయ్య జాగీరా?” అని పవన్ ప్రశ్నించిన దానికి “అవును, మా అయ్య జాగీరే” అన్న తీరుగా వచ్చిన సమాధానాలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమయ్యాయి.ఉద్యమం నుంచి జాగీరు మనస్తత్వం వరకుదశాబ్దాల పోరాటం, విద్యార్థుల త్యాగాలు, యువకుల ఆత్మాహుతులు, లక్షలాది మంది ప్రజల ఉద్యమ ఉత్సాహం.. ఇవన్నీ తెలంగాణను కేవలం ఒక భౌగోళిక ప్రాంతంగా కాకుండా ఆత్మగౌరవ చిహ్నంగా నిలిపాయి. 2014లో రాష్ట్రం ఏర్పడినప్పుడు “మా రాష్ట్రం, మా సంపద, మా నిర్ణయాలు” అన్న నినాదం ప్రజల హృదయాల్లో గాఢంగా నాటుకుంది. కానీ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కొంతమంది నాయకులు ఆ స్ఫూర్తిని తమ కుటుంబం, తమ పార్టీ లేదా తమ ప్రాంతీయ ఆధిపత్యానికి పరిమితం చేస్తున్నారు. “ఇది మా అయ్య జాగీరు” అన్న మాటలు ఆ ఫ్యూడల్ భావనను స్పష్టంగా బయటపెడుతున్నాయి. ఉద్యమ కాలంలో అణచివేతను ఎదిరించిన వారే ఇప్పుడు తమను తాము “యజమానులు”గా చూసుకోవడం బాధాకరం.తెలంగాణపై మూడు ముఖ్యమైన ప్రశ్నలు తలెత్తుతున్నాయి. తెలంగాణ నాలుగు కోట్ల ప్రజల సొత్తా? పార్టీలదా..?, బయటివారిదా? అంటే ఇది ఎవరి వ్యక్తిగత ఆస్తి కాదు, ఎవరి కుటుంబ వ్యాపారం కాదు.ఏదైనా ఒక రాజకీయ పార్టీ లేదా కుటుంబం యాజమాన్యంలో ఉందా?ఎవరి ఆధిపత్యంలోనూ ఉండకూడదు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా, రాష్ట్రం ప్రజల సార్వభౌమత్వానికి లోబడి ఉండాలి.

రాజకీయం చేయడం తప్పా?

భారత రాజ్యాంగం ప్రకారం ఏ భారతీయ పౌరుడికైనా దేశంలో ఎక్కడైనా రాజకీయ కార్యకలాపాలు చేసే స్వేచ్ఛ ఉంది. కానీ ఆ కార్యకలాపాలు స్థానిక భావాలను గౌరవించి, ఉద్యమ త్యాగాలను అవమానించకుండా జరగాలి. “వలసదారులు” అన్న మాటను రాజకీయ ఆయుధంగా ఉపయోగించడం కూడా ప్రమాదకరం. పవన్ కల్యాణ్ గతంలో తెలంగాణ ఏర్పాటుపై చేసిన కొన్ని వ్యాఖ్యలు తెలంగాణ ప్రజల భావాలను గాయపరిచాయన్న విమర్శలు ఉన్నాయి. అదే సమయంలో, స్థానిక నాయకులు “ఇది మా జాగీరు” అని చెప్పడం ఆ గాయాలను మరింత లోతు చేస్తోంది. రెండు వైపులా ఉన్న ఈ ధోరణి తెలుగు రాష్ట్రాల మధ్య సహజీవనానికి మంచిది కాదు.

# జగన్ కు బీఆర్ఎస్ స్థానంలో కవిత

విజయవాడ, జూన్ 4, వైసీపీ అధినేత జగన్‌కు ఇరుగు పొరుగు రాష్ట్రాల మద్దతు ఉన్న విషయం తెలిసిందే. సమయం చూసుకు ని స్పందించే నాయకులు ఉన్నారు. అయితే.. ఒక్కొక్కసారి ఆయనను విమర్శించిన పొరుగు రాష్ట్ర నేతలు కూడా కనిపిస్తారు. హరీష్‌రావు, కేటీఆర్‌వంటి తెలంగాణ నాయకులు జగన్‌కు మిత్రులే అయినా.. సమయం సందర్భం చూసుకుని ఆయనను సమర్థించారు. ఒక్కొక్కసారి తీవ్రంగా విమర్శించారు. 4 వేల కోట్ల కోసం.. జగన్.. రైతులను ఫణంగా పెట్టారంటూ.. గతంలో హరీష్‌రావు చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. అప్పట్లో రైతులు వాడే విద్యుత్‌కు స్మార్ట్ మీటర్లు పెట్టే నిర్ణయం తీసుకున్నారు జగన్. ఇది కేంద్ర ప్రభు త్వం చెప్పడంతోనే .. చేశారని హరీష్‌రావు చెప్పారు. అంతేకాదు.. ఇలా చేస్తే.. కేంద్రం నుంచి 4 వేల కోట్ల రూపాయల మేరకు జగన్ ప్రభుత్వానికి అప్పుగా వస్తోందన్నారు. ఇది రాజకీయంగా జగన్‌కు ఇబ్బంది సృష్టించింది. ఇక, కేటీఆర్ కూడా.. ఏపీలో వైసీపీ పాలనా సమయంలో నెలకొన్న సమస్యలను ప్రస్తావించి ..ఇరుకున పడేశారు. ఏపీలో ఎక్కడ చూసినాగుంతల రోడ్లే ఉన్నాయని.. తన స్నేహితులు చెప్పారంటూ కేటీఆర్ వ్యాఖ్యానించారు. అయినప్పటికీ.. జగన్ బీఆర్ఎస్ నాయకుల తో కలివిడిగానే ఉంటున్నారన్న చర్చ ఉంది. కట్ చేస్తే.. ఇప్పుడు బీఆర్ఎస్ స్థానంలో కవిత తెరమీదికి వచ్చారు. నేరుగా జగన్‌ను ఆమె సమర్థించకపోయినా.. అసందర్భంగా ఆమె చేసిన వ్యాఖ్యలు.. వైసీపీలో చర్చకు దారితీశాయి. జగన్ రాజధాని విషయంలో చేసిన 'మావిగన్' ప్రకటనను కవిత స్వాగతిస్తున్నట్టుగా మాట్లాడారు. దీనిని అడ్డు పెట్టుకుని కూటమి ప్రభుత్వంపైనా ముఖ్యంగా సీఎం చంద్రబాబుపైన, రాజధాని అమరావతిపైనా విమర్శలు గుప్పించారు. దీంతో వైసీపీ నాయకులు తమ కు బూస్ట్ వచ్చిందని అనుకుంటున్నారు. కానీ, ఇది వాపే తప్ప బలుపు కాదని.. తెలంగాణ నాయకులను విశ్వసించడం సరికాదని చెబుతున్న వారు కూడా ఉన్నారు. ఎప్పుడు ఎలాంటి టర్న్ తీసుకుంటారో తెలియని.. కవిత గారి లాంటి నాయకులను నమ్మితే.. నిండా మునగడం కాయమ ని అంటున్నారు. కాబట్టి.. కవిత ఏదో చెప్పారని.. చంద్రబాబుపై విమర్శలు గుప్పించారని.. పొంగిపోతే.. అది మొత్తానికే ఇబ్బంది అవుతుందని చెబుతున్న నాయకులు కూడా ఉన్నారు.

ఏపీలో సింపతీ పాలిటిక్సే

ఏపీలో సింపతీ పాలిటిక్సే నడుస్తున్నాయా? అంటే.. అవుననే సమాధానమే వినిపిస్తోంది. వాస్తవానికి రాజకీయాల్లో సింపతీ కావాల్సిందే. కానీ, అది కొన్ని కొన్ని సార్లు ఫలిస్తుంది.. మరికొన్ని సార్లు వికటిస్తుంది. ప్రజలు ఏది తమకు అనుకూలమని భావిస్తే.. అదే జరుగుతుంది. కానీ.. ప్రస్తుతం వైసీపీకి సింపతీ రాకుండా చేయాలన్న వ్యూహంతో కూటమి ప్రభుత్వం.. చంద్రబాబుకు సింపతీ రాకుండా చేయాలన్న లక్ష్యంతో వైసీపీ అడుగులు వేస్తున్నాయి ఈ క్రమంలోనే వైసీపీ నాయకులు.. పార్టీ అధినేత కూడా.. సంక్షేమ కార్యక్రమాలు సహా.. డీఎస్సీ వంటివాటిని తెరమీదికి తెచ్చారు. వాస్తవానికి సంక్షేమ కార్యక్రమాలు బాగానే వర్కవుట్ అవుతున్నాయి. కానీ, లోపాల ను వెతికి మరీ.. వైసీపీ నాయకులు కూటమి సర్కారును టార్గెట్ చేస్తున్నారు. దీనివల్ల తమకు మేలు జరుగుతుందని అనుకుంటున్నారు. కానీ, ప్రజలకు కూడా ఒక ఆలోచనా విధానం అయితే ఉంటుంది. వారు కూడా సంక్షేమంపై ఒక నిర్దేశిత అంచనాతో ఉన్నారు. ఈ నేపథ్యంలో వైసీపీ ఎంచుకున్న సింపతీ పాలిటిక్స్ ఏమేరకు వర్కవుట్ అవుతాయన్నది ప్రశ్న. ఇక, టీడీపీ విషయానికి వస్తే.. జగన్‌ను తిట్టడమే పనిగా పెట్టుకుంది. తద్వారా .. జగన్‌కు ప్రజల్లో సింపతీ రాకూడదన్నది టీడీపీ నాయకుల లక్ష్యంగా కనిపిస్తోంది. విధానపరమైన అంశాలపై వైసీపీ విమర్శలు చేస్తే.. దానికి కౌంటర్లు ఇవ్వడం వరకు తప్పులేదు. కానీ.. లేనిపోని వ్యాఖ్యలు చేస్తే.. ప్రజల్లో దీనికి వ్యతిరేక భావన ఏర్పడుతుంది. ఫలితంగా.. అది బూమరాంగ్ అవుతుంది. గతంలో సింపతీ పాలిటిక్స్ విషయంలో వైసీపీకి, టీడీపీకి కూడా అనుభవం ఉంది. చంద్రబాబును తిట్టినా.. జగన్‌కు ప్రజలు ఓటేయలేదు.జగన్‌పై విమర్శలు చేసినా.. 2019లో టీడీపీని పట్టించుకోలేదు. కేవలం పాలనను చూసి..అమలు చేస్తున్న పథకాలను చూసి.. ప్రత్యర్థులు ఇస్తున్న హామీలను గమనించే ప్రజలు ఓటేస్తున్న విషయం 2024 ఎన్నికల్లో స్పష్టమైంది. సో.. ఇప్పటికీ సింపతీని నమ్ముకుంటామంటే.. అది బూమరాంగే అవుతుంది తప్ప.. కలిసి వచ్చే అవకాశం కనిపించడం లేదని పరిశీలకులు చెబుతున్నారు.

# లోకల్ బాడీ ఎన్నికలకు కమిటీ

విజయవాడ, జూన్ 4, ఏపీలో ఒక రకమైన అనుమానం ఉండేది. కూటమి ప్రభుత్వం ఎన్నాళ్లు నడుస్తుందో చెప్పలేం అన్నవారు ఎక్కువగా ఉండేవారు ఎన్నికల సమయంలో. ఎందుకంటే చాలా రాజకీయ పార్టీల మధ్య పొత్తు కొద్ది రోజులకే విచ్ఛిన్నం అవుతూ వచ్చింది. అలాగే ఏపీలో కూటమిలోని టిడిపి, జనసేన మధ్య విభేదాలు వస్తాయని ఎక్కువ మంది ఆశించారు. కానీ వారి ఆశలు తీరలేదు. గత రెండేళ్లుగా రెండు పార్టీల మధ్య బంధం పెరుగుతుందే తప్ప తగ్గేదిగా కనిపించడం లేదు. అయితే క్షేత్రస్థాయిలో క్యాడర్ మధ్య మాత్రం విభేదాలు ఉన్నాయి. ఆ విషయం ఇరుపార్టీల అధినేతలకు తెలుసు. అయితే విభేదాలు ఎంత ఉన్నాయో అంతకుమించి ప్రచారం చేస్తోంది వైసీపీ సోషల్ మీడియా. ఏదైనా పరిణామం జరిగితే చాలు సోషల్ మీడియాను నింపేస్తోంది. కానీ వారి మధ్య ఎటువంటి అరమరికలు లేకుండా సజావుగా కొనసాగుతోంది పొత్తు. అయితే ఎంత పొత్తు ఉన్న ఓట్ల బదలాయింపు జరిగితేనే.. దానికి సరైన ఫలితం వస్తుంది. మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో ఇదే మాదిరిగా సత్ఫలితం చూసింది కూటమి. అయితే మరోసారి అటువంటి ఫలితాన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో చూడాలని భావిస్తున్నారు సీఎం చంద్రబాబు.ఏపీలో స్థానిక సంస్థలకు సంబంధించి పాలకవర్గాల గడువు ముగిసింది. ప్రత్యేక అధికారుల పాలన నడుస్తోంది. త్వరలో ఎన్నికలకు వెళ్లేందుకు సన్నాహాలు చేస్తోంది ప్రభుత్వం. అయితే చంద్రబాబు జరుపుతున్న ఈ జాప్యం వెనుక చాలా రకాల వ్యూహాలు ఉన్నాయి. అసెంబ్లీ ఎన్నికల మాదిరిగా స్థానిక సంస్థల్లో సైతం కూటమి పార్టీల మధ్య ఓట్ల బదలాయింపు జరగాలన్నది చంద్రబాబు ప్రణాళిక. అందుకు ఆయన ఒక వ్యూహం రూపొందించారు. నియోజకవర్గ, మండల స్థాయిలో ఎన్డీఏ సమన్వయ కమిటీ సమావేశాలను ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. ఈ నెల నాలుగున జరగనున్న ఎన్డీఏ సమావేశంలో ఈ నిర్ణయాన్ని ప్రకటించనున్నారు.సార్వత్రిక ఎన్నికల వరకు పొత్తు ఓకే. కానీ స్థానిక సంస్థల ఎన్నికలు అలా కాదు. అక్కడ స్థానిక పరిస్థితులు విపరీతంగా ప్రభావం చూపుతాయి. నేతలు ఆశావహులుగా ఉంటారు. ఈ క్రమంలో ఎన్నికలు నిర్వహిస్తే కూటమి నేతల మధ్య ఘర్షణతో పాటు వివాదాలు జరుగుతాయి. దీనిని ముందుగానే గ్రహించారు సీఎం చంద్రబాబు. అందుకే కూటమి సమన్వయ కమిటీలను ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు. ఏ మండలంలో ఎవరు జడ్పిటిసి గా పోటీ చేయాలి? సర్పంచ్ గా ఎవరికి అవకాశం కల్పించాలి? ఎంపీపీగా ఎవరికి ఛాన్స్ ఇవ్వాలి? ఆశావహుడు ఎప్పుడు నుంచి పనిచేస్తున్నారు? స్థానికంగా బలం ఎంత? ఇలా అన్ని వివరాలను ఆరా తీస్తుంది ఈ కమిటీ. ఒకవేళ బహుముఖ పోటీ ఉంటే సమన్వయం చేసుకొని ముందుకు సాగుతుంది. అప్పుడే ఓట్ల బదలాయింపు జరిగి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి భారీ ఓటమి ఇచ్చేందుకు ఈ ప్రయత్నం గా తెలుస్తోంది. రేపు ఈ కమిటీల గురించి ప్రత్యేక ప్రకటన చేస్తారు సీఎం చంద్రబాబు.

# కొడాలి అర్జున్ ఎంట్రీ....

మచిలీపట్టణం, జూన్ 4, మాజీ మంత్రి కొడాలి నాని రాజకీయ వారసుడిపై క్లారిటీ వచ్చేసింది. మాజీ మంత్రి పేర్ని నాని కొడాలి నాని రాజకీయ వరసుడు ఎవరో చెప్పేశారు.. 2034 ఎన్నికల్లో కొడాలి అర్జున్ గుడివాడ నుంచి బరిలో ఉంటాడని ప్రకటించారు. కొడాలి నానితో కలిసి అర్జున్ గుడివాడలో సర్‌పై నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంలో పేర్నినాని కీలక ప్రకటన చేశారు.గుడివాడ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం జరిగింది.. మాజీ మంత్రి కొడాలి నాని రాజకీయ వారసత్వంపై కీలక ప్రకటన వచ్చేసింది. కొడాలి నాని రాజకీయ వారసుడు ఎవరో మాజీ మంత్రి కొడాలి నాని ప్రకటించారు. గుడివాడ లింగవరంలోని కె కన్వెన్షన్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(సర్)పై వైఎస్సార్‌సీపీ నేతలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రులు కొడాలి నాని, పేర్ని నానిలతో పాటుగా వైఎస్సార్‌సీపీ ముఖ్య నేతలు హాజరయ్యారు. ఈ వేదికపై నుంచి మాజీ మంత్రి పేర్ని నాని కొడాలి నాని రాజకీయ వారసుడు కొడాలి అర్జునరావు అంటూ ప్రకటించారు. కొడాలి అర్జున్ 2034 ఎన్నికల్లో పోటీచేస్తారని పేర్ని నాని తెలిపారు.కొడాలి అర్జున్ నాని సోదరుడి కుమారుడు.. కొంతకాలంగా గుడివాడ వైఎస్సార్‌సీపీలో యాక్టివ్ అయ్యారు. గుడివాడలో సర్‌పై నిర్వహించిన సదస్సుకు అర్జున్ వచ్చారు.. వేదికపై మాజీ మంత్రులు, పార్టీ నేతల మధ్య కూర్చున్నారు. అర్జున్ 2034 ఎన్నికల్లో పోటీచేస్తారని ప్రకటించడంతో.. 2029 ఎన్నికల్లో కొడాలి నాని ఎన్నికల బరిలో ఉంటారనే క్లారిటీ వచ్చింది. కొడాలి నానికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.. కానీ తన సోదరుడి కుమారుడు అర్జున్‌ను రాజకీయ వారసుడిగా ప్రకటించారు. గతంలో కూడా పలు సందర్భాల్లో కొడాలి నాని తన రాజకీయ వారసత్వం గురించి ప్రకటనలు చేశారు. 2024 ఎన్నికల సమయంలో కూడా కొడాలి నాని సోదరుడి కుమారుడు అర్జున్ తన రాజకీయ వారసుడని ప్రకటించిన సంగతి తెలిసిందే. తనకు 2024 ఎన్నికలే చివరివి అని చెప్పారు. 2029 ఎన్నికల్లో తాను పోటీచేయనని.. తన వయసు గురించి ప్రస్తావించారు. 2029 ఎన్నికల సమయానికి తనకు 58 ఏళ్లు వస్తాయని.. తాను ఆ వయసులో మళ్లీ ఎన్నికల్లో పోటీచేయలేనని చెప్పుకొచ్చారు. తన కుటుంబం నుంచి ఎవరూ రాజకీయాల్లోకి రారని.. తన ఇద్దరు కుమార్తెలకు రాజకీయాల్లోకి రావాలనే ఆసక్తి లేదన్నారు. తన తమ్ముడి కుమారుడు రాజకీయాల్లోకి వస్తారని చెప్పారు. ఇప్పుడు మాజీ మంత్రి పేర్ని నాని ప్రకటనతో కొడాలి అర్జున్ పొలిటికల్ ఎంట్రీ ఖాయమైందనే చర్చ జరుగుతోంది.మరోవైపు గుడివాడలో జరిగిన సర్ సదస్సులో మాజీ మంత్రి పేర్ని నాని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఎన్నికల్లో గుడివాడ, గన్నవరం సిట్టింగ్ ఎమ్మెల్యేలకు సీట్లు లేవని టీడీపీలో చర్చ జరుగుతోందన్నారు. సర్ విషయంలో వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సర్ కారణంగా తమిళనాడులో స్టాలిన్, పశ్చిమ బెంగాల్‌లో మమత బెనర్జీ ఓడిపోయారన్నారు మాజీ మంత్రి కొడాలి నాని. వారు పోటీచేసిన నియోజకవర్గాల్లో ఓట్లు తొలగించడంతోనే ఇలా జరిగిందని చెప్పుకొచ్చారు. సర్ విషయంలో అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు.

# కాంగ్రెస్ గూటికి జగన్

## శివకుమార్ కు అధిష్టానం టాస్క్

విజయవాడ, జూన్ 4, కర్ణాటక కొత్త ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ బాధ్యతలు తీసుకొనున్నారు. ఇటీవల సిద్దరామయ్య తన పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ అగ్ర నాయకత్వం వ్యూహాత్మకంగా డీకే శివకుమార్ కు కర్ణాటక బాధ్యతలు అప్పగించింది. అయితే కేవలం కర్ణాటకలో రాజకీయ ప్రయోజనాలు పొందడం కాదు.. దక్షిణ భారతదేశంలో బలమైన శక్తిగా కాంగ్రెస్ పార్టీని తీర్చిదిద్దేందుకు డీకే శివకుమార్ ద్వారా అగ్ర నాయకత్వం బలమైన స్కెచ్ వేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే తెలంగాణ, కర్ణాటక, కేరళలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్నాయి. తమిళనాడులో కాంగ్రెస్ సహకారంతో విజయ్ ప్రభుత్వం నడుస్తోంది. దక్షిణాది రాష్ట్రాలను మరింత బలమైన క్యారీడార్ గా రూపొందించుకొని.. 2029 ఎన్నికల్లో అత్యధిక ఎంపీ స్థానాలు దక్కించుకోవాలన్నది కాంగ్రెస్ అగ్ర నాయకత్వం ప్లాన్. అయితే కాంగ్రెస్ పార్టీకి ఎంతో కొంత లోటు అనేది ఏపీ నుంచి ఉంది. దానిని భర్తీ చేసే బాధ్యతను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ.. డీకే శివకుమార్ కు అప్పగించినట్లు తెలుస్తోంది.ఏపీలో కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంక్ అంత జగన్మోహన్ రెడ్డి వైపు ఉంది. షర్మిల ద్వారా దాని టర్న్ చేసే ప్రయత్నం జరిగిన వర్కౌట్ కావడం లేదు. ఇప్పుడున్న ఏకైక మార్గం జగన్మోహన్ రెడ్డి వద్ద ఉన్న ఓటు బ్యాంకు కాంగ్రెస్ పార్టీ వైపు టర్న్ చేయడం.. లేకుంటే జగన్మోహన్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడం.. అది కాదంటే జగన్మోహన్ రెడ్డితో పొత్తు పెట్టుకోవడం. అయితే కాంగ్రెస్ పార్టీతో దోస్తీ అంటేనే అంత ఈజీగా జగన్మోహన్ రెడ్డి ఒప్పుకునే పరిస్థితి లేదు. అది డీకే శివకుమార్ ద్వారా చేయాలన్నది రాహుల్ గాంధీ ప్లాన్. రాజశేఖర్ రెడ్డి ఉన్న నాటి నుంచి కుటుంబ, వ్యాపార సన్నిహితుడు డికె శివకుమార్. ఆ కుటుంబం బలం, బలహీనతలు తెలుసు. పైగా ఆస్తి పంచాయితీలు ఇప్పుడు నడుస్తున్నాయి. ఆపై జగన్మోహన్ రెడ్డికి బెంగళూరులో విలువైన ఆస్తులు ఉన్నాయి. ఈ పరిణామాల క్రమంలో డీకే శివకుమార్ జగన్మోహన్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీతో కలపగల శక్తి కలిగి ఉన్నారు. అందుకే అగ్రనేత రాహుల్ కీలక టాస్క్ ఇచ్చినట్లు తెలుస్తోంది.2029 ఎన్నికల్లో కాంగ్రెస్ నేతృత్వంలో కూటమి అధికారంలోకి రావాలి అంటే దక్షిణాది రాష్ట్రాలు కీలకం. ఐదు రాష్ట్రాలు ఉంటే అందులో మూడింట నేరుగా అధికారంలో ఉంది. మరో రాష్ట్రంలో అధికార భాగస్వామిగా ఉంది. ఏపీలో మాత్రం టీడీపీ కూటమి ఉంది. ఆ కూటమిని ఢీ కొట్టాలంటే జగన్మోహన్ రెడ్డికి మిగతా రాజకీయ పక్షాలు సాయం అవసరం. అందుకే ఆయనను కాంగ్రెస్ గూటికి తెచ్చేందుకు శివకుమార్ అప్పుడే ప్రయత్నాలు మొదలుపెట్టినట్లు తెలుస్తోంది. 135 పార్లమెంట్ స్థానాలు ఉన్న దక్షిణాది రాష్ట్రాల్లో మెజారిటీ సీట్లు వస్తే ఈజీగా కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవచ్చు. ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాల్లో నెలకొన్న పరిస్థితులు జగన్మోహన్ రెడ్డికి తెలుసు. అందుకే ఆయన బిజెపి నుంచి బయటకు వచ్చినట్టు కనిపిస్తున్నారు. ఇదే ఊపుతో డీకే శివకుమార్ పట్టు బిగిస్తే.. జగన్మోహన్ రెడ్డి కాంగ్రెస్ గూటికి చేరడం ఖాయమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# షర్మిలకు డీకే షాక్

కడప జూన్ 4, రాజ్యసభ పదవిపై ఆశలు పెట్టుకున్నారు షర్మిల. ఇటీవల కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నుంచి పిలుపు రావడంతో ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. అక్కడ రాజ్యసభ భరోసా రావడంతో ఆనందంతో కనిపించారు. అయితే ఇప్పుడు సీన్ రివర్స్ అవుతున్నట్లు తెలుస్తోంది. రాజ్యసభ పదవి కష్టమేనన్న టాక్ నడుస్తోంది. దానికి కారణం లేకపోలేదు. కర్ణాటక రాజకీయాలు మారడంతో.. షర్మిలకు ఈసారి అవకాశం ఉంటుందా లేదా అనేది ఒక అనుమానం. ఎందుకంటే ఆమె కర్ణాటక నుంచి రాజ్యసభకు ఎన్నిక కావాలి. కానీ అక్కడ పరిస్థితి ఏమంత బాగాలేదు. అందుకే కాంగ్రెస్ అగ్ర నాయకత్వం పునరాలోచనలో పడినట్లు ప్రచారం జరుగుతోంది. అదే జరిగితే షర్మిలకు షాక్ తగిలినట్లే.తన తండ్రి పేరుతో తెలంగాణలో పార్టీ ఏర్పాటు చేశారు షర్మిల. అక్కడ రాజకీయాల్లో రాణించాలని భావించారు. సుదీర్ఘ పాదయాత్ర కూడా చేశారు. కానీ అనుకున్న స్థాయిలో వర్కౌట్ కాలేదు. దీంతో తన పార్టీని ఏదో ఒక జాతీయ పార్టీలో విలీనం చేయాలని భావించారు. తన తండ్రి ఇష్టపడే కాంగ్రెస్ పార్టీలోనే విలీనం చేశారు చివరకు. అలా విలీనం చేసినందుకు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయాలని భావించారు. కానీ కాంగ్రెస్ హై కమాండ్ మాత్రం ఏపీ బాధ్యతలు అప్పగించింది. అచేతనంగా ఉన్న కాంగ్రెస్ పార్టీని ఊపిరి పోయాలని భావించింది. అందుకు అప్పట్లో రాజ్యసభ పదవి ఆఫర్ చేసినట్లు తెలుస్తోంది. ఇన్నాళ్లకు కర్ణాటక నుంచి మూడు రాజ్యసభ సీట్లు ఖాళీ అవుతుండడంతో.. షర్మిలకు ఇచ్చిన హామీ అమలు చేసేందుకు కాంగ్రెస్ పెద్దలు రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది. పైగా వైయస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబానికి అత్యంత సన్నిహితుడు డి కే శివకుమార్. షర్మిలకు రాజ్యసభ పదవి దక్కుతుందంటే ఆయన సైతం సంతోషిస్తారు. ఆ నమ్మకంతోనే అగ్రనేత రాహుల్ ఢిల్లీకి పిలిపించి రాజ్యసభ పదవి ఇస్తామని షర్మిలకు చెప్పారు. అయితే ఇప్పుడు మొత్తం సీన్ రివర్స్ అవుతున్నట్లు ప్రచారం నడుస్తోంది.. అయితే అదే కర్ణాటక నుంచి షర్మిల కు అవకాశం ఇచ్చేందుకు కాంగ్రెస్ హై కమాండ్ ఆదేశాలు జారీచేసింది. అయితే ఈ నిర్ణయంతో కర్ణాటక కాంగ్రెస్ నాయకులు అసంతృప్తికి గురవుతున్నారు. మరో రెండేళ్లలో కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఇవి డీకే శివకుమార్ పనితీరుకు అజెండాగా నిలవనున్నాయి. అయితే ప్రారంభంలోనే రాజ్యసభ పదవి ద్వారా కాంగ్రెస్ పార్టీలో అసంతృప్తి రేగే అవకాశం ఉంది. కాంగ్రెస్ నుంచి చాలామంది నేతలు రాజ్యసభ పదవి ఆశిస్తున్నారు. ఇప్పుడు ఆ పదవిని షర్మిలకు ఇస్తే ఆ ప్రభావం డీకే శివకుమార్ పై పడుతుంది. అయితే ఇప్పుడు డీకే శివకుమార్ షర్మిల విషయంలో వెనక్కి తగ్గుతున్నట్లు తెలుస్తోంది. అదే జరిగితే షర్మిలకు షాక్ తగిలినట్టే.

# ట్రెండింగ్ లో లేబర్ అడ్డా

గుంటూరు, జూన్ 4, ఏదైనా భవన నిర్మాణమైనా, రోడ్డు నిర్మాణమైనా? అందుకోసం చాలా మంది కార్మికులు అవసరం. అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్నట్టు.. ఆయా నిర్మాణాల కోసం సరిపడ డబ్బు, ఇతరత్రా సామాగ్రి ఉన్నా.. కార్మికులు లేకపోతే? ఆ పని ఇంచు కూడా కదలదు.ఇప్పుడు అన్ని ప్రాంతాల్లో నిర్మాణాలు జోరుగా సాగుతున్న వేళ? కార్మికుల పాత్ర మరింతగా పెరిగిపోయింది. ఇక ఏపీ రాజధాని అమరావతి విషయానికి వస్తే? వేలాది మంది భవన నిర్మాణ కార్మికులు వస్తున్నారు. వెళుతున్నారు. ఒక్కో కాంట్రాక్టరు ఒక్కో రీతిన వ్యవహరిస్తున్న కారణంగా కార్మికులు ఇబ్బందులు పడుతున్న వైనం స్పష్టంగా కనిపిస్తోంది. అందుకే కార్మికుల వసతి కోసం పక్కా ఏర్పాట్లు చేయాలని కూటమి సర్కారు తన కాంట్రాక్టర్ల తెగేసి చుబుతోంది.కాంట్రాక్టర్లకు మాట మాత్రంగా చెప్పడానికి బదులుగా అసలు కార్మికుల వసతి కోసం ఎలాంటి ఏర్పాట్లు చేయాలి? ఆయా లేబర్ అడ్డాల్లో ఎలాంటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలి? వంటి విషయాలను విస్పష్టంగా చెప్పేందుకు కూటమి సర్కారు రంగంలోకి దిగింది. ఇంటిగ్రేటెడ్ లేబర్ అమెనిటీస్ సెంటర్ (లేబర్ అడ్డా) నమూనాను గుంటూరులో ఏర్పాటు చేసింది. అందులో కార్మికుల వసతి కోసం చేపట్టాల్సిన ఏర్పాట్లను కళ్లకు కట్టినట్టు చూపింది.లేబర్ అడ్డాల్లో ఆయా ఏర్పాట్లతో పాటుగా కార్మికులకు తమ హక్కులు, బాధ్యతలపై మరింత అవగాహన పెంచే దిశగా పలు సూచనలు సలహాలను ఆ లేబర్ అడ్డాలో పొందుపరచింది. చదువు వచ్చిన కార్మికులతో పాటుగా చదువు రాని వారికి కూడా సులభంగ అర్థమయ్యేలా ఈ అవగాహన ప్రకటనలను పొందుపరచిందిఅమరావతి పరిధిలోనే కాకుండా ఇతరత్రా పని ప్రదేశాల్లో కూడా కార్మికుల కోసం ఈ తరహా లేబర్ అడ్డాలను ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం కాంట్రాక్టర్లకు దిశానిర్దేశం చేసింది. ఈ సూచనలను పాటిస్తే?పని ప్రదేశాల్లో కార్మికులకు మంచి వసతులు లభించినట్టేనని చెప్పాలి.

## సీఎం చంద్రబాబుకు మాజీ ఎంపీ కేశినేని నాని ట్వీట్

విజయవాడ మాజీ ఎంపి కేశినేని నాని ముఖ్యమంత్రి చంద్రబాబుకు ట్వీట్ చేసారు. తాను రెండేళ్లుగా రాజకీయాలకు దూరంగా ఉన్నా కక్ష సాధింపులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. నాని రాజకీయాలతో సంబంధం లేని తన మిత్రుడ్ని స్థానిక ఎంపీ పోలీసులతో వేదిస్తున్నారని పేర్కొన్న నాని, తన చిన్ననాటి స్నేహితుడు తాతినేని రామ్ బాబుపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తున్నారని అన్నారు. టాస్క్ ఫోర్స్ పిఎస్ఐ నవీన్, రామ్ ఇంట్లో లేని సమయంలో అతని ఇంటికి వెళ్లి అతని తల్లిని వేధించాడని పేర్కొన్నారు. ఈ వేధింపులు ఆ కుటుంబానికి తీవ్రమైన వేదనను కలిగిస్తోదన్న నాని వేధింపులను ఆపడానికి, రాజకీయ కక్ష సాధింపు చర్యల కోసం పోలీసు యంత్రాంగాన్ని దుర్వినియోగం చేయకుండా చూడాలని, దానికి జోక్యం చేసుకోవాలని చంద్రబాబుని కోరారు.

## గజ్వేల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ హోమ్ గార్డ్ గలీజు వేషాలు

గజ్వేల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న హోం గార్డ్ గాజల కరుణాకర్ రెడ్డి వెకిలీ వేషాలు బయటపడ్డాయి. ట్రాఫిక్ పోలీసు స్టేషన్ లో పనిచేస్తూ సమీపంలోని ఓ ఇంట్లో హోమ్ గార్డ్ గాజల కరుణాకర్ రెడ్డి అద్దెకు ఉంటున్నాడు. పక్కింటిలో వుంటున్న గృహిణిని వేధింపులుకు గురి చేస్తున్నాడు. ఒంటిమీద బట్టలు తొలగించి ఆమె ముందు అంగ ప్రదర్శన చేస్తున్నాడు. బట్టలు ఆరేయడానికి మేడపైకి వెళ్ళినప్పుడల్లా తన భార్య ముందు ఇలా అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని..అతని వేషాలపై భార్య చెప్పడంతో..భర్త రహస్యంగా ఫోటోలు తీశాడు. స్థానిక పోలీసులకు పిర్యాదు చేసాడు. గజ్వేల్ పోలీసు స్టేషన్ లో హోమ్ గార్డ్ కరుణాకర్ రెడ్డిపై కేసు నయోదు అయింది.

# టీడీపీలో అనంత లొల్లి....

అనంతపురం, జూన్ 4, అనంతపురం నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీలో ముసలం మొదలయింది. అక్కడ మాజీ ఎమ్మెల్యేకు, ప్రస్తుత ఎమ్మెల్యేకు మధ్య గత కొన్నేళ్ల నుంచి పడటం లేదు. ప్రస్తుత ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ కు, మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి మధ్య విభేదాలు మరింత ముదిరాయి. ఎంతగా అంటే.. తాను వచ్చే ఎన్నికల్లో అనంతపురం అర్బన్ నియోజకవర్గం నుంచి పోటీ చేయబోనని ప్రభాకర్ చౌదరి ప్రకటించారు. తాను పార్టీ హైకమాండ్ ను టిక్కెట్ ను కూడా కోరనని అన్నారు. అదే సమయంలో డీలిమిటేషన్ లో మరొక నియోజకవర్గంలో అవకాశమిస్తే వెళతానని, లేకుంటే పోటీకి దూరంగా ఉంటానని ప్రభాకర్ చౌదరి ప్రకటించారు.ఇందుకు కారణాలు కూడా లేకపోలేదు. గత ఎన్నికల్లో ప్రభాకర్ చౌదరిని కాదని తెలుగుదేశం పార్టీ నాయకత్వం దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ కు టిక్కెట్ ఇచ్చింది. కూటమి హవాలో ఆయన గెలుపొందారు. అయితే గెలిచిన నాటి నుంచి ప్రభాకర్ చౌదరిని పక్కన పెడుతూ వస్తున్నారు. ఆయన వర్గాన్ని కూడా దూరం పెడుతున్నారు. దీంతో రెండు వర్గాల మధ్య సోషల్ మీడియాలో గత కొంతకాలంగా వార్ నడుస్తుంది. దీనిపై పార్టీ హైకమాండ్ స్పందించి వెంటనే ఇద్దరినీ పిలిపించి క్లాస్ పీకారు. అయినా మార్పు రాలేదు. దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ తన అనుచరులను కావాలనే తొక్కేస్తూ నియోజకవర్గంలో ఇబ్బందులు పెడుతున్నారన్నది ప్రభాకర్ చౌదరి ఆరోపణ.మరొకవైపు త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. కార్పొరేషన్ ఎన్నికల్లో వంద శాతం సీట్లు గెలుస్తామని, ఎవరు అడ్డం పడినా గెలిచేది టీడీపీయేనని, తానేంటో చూపిస్తానని దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ మీడియా సమావేశం పెట్టి పరోక్షంగా ప్రభాకర్ చౌదరిపై సవాల్ విసిరారు. అనంతరం ప్రభాకర్ చౌదరి తాను వచ్చే ఎన్నికల్లో హైకమాండ్ తనకు అనంతపురం బీఫారం ఇచ్చినా తీసుకోనని, తాను పోటీ చేయనని చెప్పేశారు. ఇది తన వ్యక్తిగత నిర్ణయమని, ఆయన నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారు కదా? ఎన్నిసార్లు గెలుస్తారో గెలవనీయండి అంటూ సెటైరికల్ గా మాట్లాడుతుండటంతో వీరిద్దరి మధ్య వార్ స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రభావం చూపుతుందన్న ఆందోళన సర్వత్రా వ్యక్తమవుతుంది. మొత్తం మీద అధికార టీడీపీలో ఈ విభేదాలు హైకమాండ్ జోక్యంతోనూ సమసిపోయేలా కనిపించడం లేదు.

## రాజ్యసభ టికెట్లపై టీడీపీ నేతల్లో టెన్షన్..

తిరుపతి, జూన్ 4. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాజ్యసభ టీడీపీ ఆశావాహుల్లో కొత్త టెన్షన్ పట్టుకుంది. అతి త్వరలో రాజ్యసభ స్థానాలు ఖాళీ కానున్న వేళ సీట్ల భర్తీ ప్రక్రియ వేగవంతమైంది. ఈ క్రమంలో రాజ్యసభ సీటు కోసం టీడీపీ ఆశావాహుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. రాజ్యసభ టికెట్ కోసం టీడీపీ నేతలు గట్టిగానే పోటీపడుతున్నారు. ఈ నేపథ్యంలో పార్టీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు చుట్టూ నేతలంతా ప్రదక్షిణలు చేస్తున్న పరిస్థితి నెలకొంది.తమకు ఎలాగైన రాజ్యసభ సీటుకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. దాంతో రాష్ట్ర సచివాలయం, పార్టీ హెడ్ క్వార్టర్స్ వద్ద చంద్రబాబును వ్యక్తిగతంగా కలిసేందుకు క్యూ కడుతున్నారు. తాము పార్టీ కోసం ఎంతగా కష్టపడ్డారో ఎన్ని సేవలు చేశారు? రాజకీయ అనుభవాల గురించి వివరించే పనిలో పడ్డారు.అయితే, ఈ క్రమంలో రాజ్యసభ రేసులో రాష్ట్రంలోని పలువురు ప్రముఖ టీడీపీ నేతల పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. అందులో కిలారు రాజేష్, సానా సతీష్, కంభంపాటి రామ్మోహన్ రావు, టీడీ జనార్దన్, గల్లా జయదేవ్, భాష్యం రామకృష్ణ పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నాయి. వీరిలో కొందరు పార్టీకి ఆర్థికంగానూ మరికొందరు రాజకీయంగా చేసిన సేవలను అధిష్ఠానం ముందు ప్రస్తావిస్తున్నట్లు తెలుస్తోంది.అందులోనూ సామాజిక సమీకరణాలు సైతం రాజ్యసభ అభ్యర్థుల ఎంపికలో కీలకంగా మారాయి. ముఖ్యంగా ఎస్సీ కోటాలో సీనియర్ నేత వర్ల రామయ్య పేరు బలంగా వినిపిస్తోంది. అలాగే, ఉత్తరాంధ్ర ప్రాంతానికి ప్రాధాన్యం వహించే చింతకాయల విజయ్‌కు బీసీ కోటాలో అవకాశం లభించే ఛాన్స్ ఉందంటూ చర్చ నడుస్తోంది. ఇక రాయలసీమ నుంచి రెడ్డప్పగారి శ్రీనివాస్ రెడ్డి, లింగారెడ్డి పేర్లు వినిపిస్తున్నాయి. బీసీ వర్గం నుంచి మాత్రం తిప్పేస్వామి కూడా రేసులో ఉన్నట్లు పార్టీ వర్గాల సమాచారం.ఇదిలా ఉంటే.. తెలంగాణ ప్రాంతానికి చెందిన కొత్త ముఖాలకు కూడా ఈసారి రాజ్యసభలో సీటు దక్కుతుందనే ప్రచారం కూడా జోరుగా కొనసాగుతోంది. ప్రస్తుతం ఏపీ రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది.అసలు ఇప్పటివరకు పెద్దగా చర్చల్లో లేని కొందరి పేర్లు కూడా చివరి నిమిషంలో తెరపైకి వచ్చే అవకాశం కూడా ఉందని టీడీపీ శ్రేణుల్లో ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇందులో భాగంగానే మహిళలకు ప్రాధాన్యం వహించేలా ఒక మహిళకు రాజ్యసభ అవకాశం కల్పించే అంశాన్ని అధిష్ఠానం పరిశీలిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

జనసేనకు ఒక సీటుపై క్లారిటీ? :

అదేవిధంగా, ఎన్డీఏ కూటమి సమీకరణాలు సైతం ఈసారి రాజ్యసభ సభ్యుల ఎంపిక ప్రక్రియలో కీలకంగా మారే అవకాశం కనిపిస్తోంది. ముఖ్యంగా ఈసారి జనసేనకు ఒక రాజ్యసభ సీటు కేటాయించే అంశంపై స్పష్టత వచ్చినట్లు తెలుస్తోంది. ఒకవేళ జనసేనకు అవకాశమిస్తే.. ఆ పార్టీ తరఫున లింగమనేని రమేష్ పేరు దాదాపు ఖరారైనట్లేనన్న ప్రచారం కూడా జోరుగా సాగుతోంది. అయితే, దీనిపై అధికారిక ప్రకటన ఇంకా రావాల్సి ఉంది.ఈ నెల 8వ తేదీతో నామినేషన్ల దాఖలు గడువు ముగియనుంది.

ఈ నేపథ్యంలో రాజకీయ పరిణామాలు శరవేగంగా మారిపోతున్నాయి. ఎన్డీఏ సమావేశంలో మిత్రపక్షాలకు కేటాయింపులు, అభ్యర్థుల ఎంపికపై క్లారిటీ వచ్చే అవకాశముంది. దాంతో టీడీపీ ఆశావాహులు, జనసేన నేతలు, పార్టీ శ్రేణులు సైతం ఏం జరుగుతుందో తెలుసుకునేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. రాజ్యసభ టికెట్లపై టీడీపీ తుది నిర్ణయం ఎలా ఉండబోతుంది అనేది ఆసక్తిగా మారిం

# ఫ్యూచర్ సిటీ ఎకరానికి 1.24 కోట్ల పరిహారం

హైదరాబాద్, జూన్ 4 తెలంగాణలోని అర్బన్ రీజియన్లలో భూముల ధరలు విపరీతంగా పెరగడంతో ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల భూసేకరణ కోసం ప్రభుత్వం రికార్డు స్థాయి పరిహారం చెల్లిస్తోంది. రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ సమీపంలోని కొంగర ఖుర్ద్, కొంగర కలాన్ గ్రామాల్లో ఫ్యూచర్ సిటీకి అనుసంధానంగా నిర్మించే గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే కోసం ఎకరాకు గరిష్టంగా రూ.1.24 కోట్ల భారీ పరిహారాన్ని ప్రభుత్వం చెల్లించింది. రూ.4,600 కోట్లతో ప్రతిపాదించిన 300 అడుగుల ఈ రహదారి కోసం రెండు దశల్లో మొత్తం 1,500 ఎకరాలను సేకరిస్తున్నారు.తెలంగాణ రాజధాని పరిసర ప్రాంతాలలో, ముఖ్యంగా కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో భూముల ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఇటీవల రాయదుర్గం ఏరియాలో ప్రభుత్వం నిర్వహించిన వేలంలో ఎకరాకు రికార్డు స్థాయిలో రూ.204 కోట్లు పలికింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వివిధ ప్రాజెక్టుల కోసం రైతుల నుంచి భూములను సేకరించడం పెద్ద సవాలుగా మారింది. దీంతో భూసేకరణ ప్రక్రియ సజావుగా.. ఎలాంటి వివాదాలు లేకుండా సాగడం కోసం రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రికార్డు స్థాయి పరిహారం చెల్లించాల్సి వస్తోంది. తాజాగా ప్రతిపాదిత ఫ్యూచర్ సిటీకి అనుసంధానంగా ఓఆర్ఆర్ నుంచి ఆర్ఆర్ఆర్ వరకు నిర్మించనున్న గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే ప్రాజెక్టు కోసం భూములు ఇచ్చిన కొందరు రైతులకు ప్రభుత్వం రికార్డు స్థాయిలో పరిహారం అందించింది. ఎకరాకు ఏకంగా రూ.1.24 కోట్ల చొప్పున భారీ పరిహారాన్ని అందజేసింది.రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌కు ఆనుకుని, ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలో ఉన్న కొంగర కలాన్, కొంగర ఖుర్ద్ గ్రామాల్లో ప్రస్తుతం బహిరంగ మార్కెట్ ధర ఎకరాకు రూ.8 కోట్ల నుంచి రూ.10 కోట్ల వరకు పలుకుతోంది. ఈ ప్రాంతంలో ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణం కోసం 15 ఎకరాల భూమిని ప్రభుత్వం సేకరించింది. మార్కెట్ రేట్లు భారీగా ఉండటంతో జిల్లా యంత్రాంగం రైతులతో పలుమార్లు చర్చలు జరిపింది. చివరకు కుదిరిన ఒప్పందం ప్రకారం ఎకరాకు రూ.1.24 కోట్ల రికార్డు స్థాయి పరిహారాన్ని చెల్లించి భూములను స్వాధీనం చేసుకున్నట్లు రంగారెడ్డి జిల్లా ఉన్నతాధికారి ఒకరు వెల్లడించారు. ఎక్స్‌ప్రెస్‌వే వెళ్లే మార్గంలోని ఇతర లొకేషన్లను బట్టి రైతులకు ఎకరాకు రూ.30 లక్షల నుంచి రూ.98 లక్షల వరకు అందజేశారు. మారుమూల ప్రాంతాల్లో మాత్రం ఎకరాకు రూ.15 లక్షల చొప్పున చెల్లిస్తున్నారు.కాగా, రావిర్యాల్ ఓఆర్ఆర్ నుంచి మీర్‌ఖాన్‌పేట్ మీదుగా ఆమన్‌గల్ వరకు రెండు విడతల్లో దాదాపు రూ.4600 కోట్ల అంచనా వ్యయంతో 300 అడుగుల వెడల్పైన గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. ఈ ప్రాజెక్టు కోసం మొత్తం 1500 ఎకరాల భూమి అవసరం కానుంది. ఫేజ్-1 కింద 447 ఎకరాల భూసేకరణ ఇప్పటికే పూర్తయింది. ఫేజ్-2 కింద మరో 558 ఎకరాల భూసేకరణ ప్రక్రియ ప్రస్తుతం వేగంగా సాగుతోంది. ఈ భారీ ఎక్స్‌ప్రెస్‌వే రంగారెడ్డి జిల్లాలోని మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, కందుకూర్, కడ్తాల్, ఆమన్‌గల్ మండలాల గుండా వెళ్తుంది. ఈ ప్రాజెక్టుకు అవసరమైన మొత్తం 1500 ఎకరాల భూమిలో దాదాపు 300 ఎకరాలు అటవీ భూమి కాగా.. మరో 200 ఎకరాలు తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ పరిధిలో ఉన్నట్లు అధికారులు స్పష్టం చేశారు. ఈ రహదారి అందుబాటులోకి వస్తే ఫ్యూచర్ సిటీకి రవాణా కనెక్టివిటీ మరింత అద్భుతంగా మారనుంది.

### రాష్ట్రవ్యాప్తంగా వైకాపా నిరసనలు

విజయవాడ చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు పేరుతో వైకాపా రాష్ట్రవ్యాప్త నిరసనలకు పిలుపునిచ్చింది. అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా ఇచ్చిన హామీలు అమలు చేయకపోవటంపై ఆ పార్టీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేసారు. గురువారం నాడు మండల కేంద్రాల్లో టీడీపీ మేనిఫెస్టో, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ సంతకాలతో ఇచ్చిన బాండ్లు దహనం, 8 లేదా 9 తేదీలలో టౌన్ హాల్ సదస్సులు, 12న నియోజకవర్గ కేంద్రాల్లో నిరసన ర్యాలీలు నిర్వహిస్తారు.

# విజయ్ వర్సెస్ అన్నామలై...



చెన్నై, జూన్ 4, (న్యూస్ పల్స్) తమిళనాడు రాజకీయాలు ఇప్పుడు దేశవ్యాప్తంగా ఆసక్తి రేకెత్తిస్తున్నాయి. మొన్నటి తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితా?లే ఇందుకు కారణమని చెప్పాలి. ఈ ఎన్నికల్లో కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ స్థాపించిన తమిళ వెట్రిగ కజగం (టీవీకే) రెండు పెద్ద పార్టీలను చిత్తు చేసి అధికార పార్టీగా అవతరించిన తీరు ఈ ఆసక్తిని మరింతగా పెంచింది. ఈ ఆసక్తి ఎక్కడిదాకా వెళ్లిందంటే? తమిళనాడు అసెంబ్లీకి 2031లో జరిగే ఎన్నికల సమీకరణాల వరకూ వెళ్లిపోయింది. 2031లో జరిగే తమిళ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ విజయ్ వర్సెస్ అన్నామలై అంటూ ఆసక్తికర విశ్లేషణలు వినిపిస్తున్నాయి.ఈ విశ్లేషణలు ఎంతమేర కార్యరూపం దాలుస్తాయన్న దానిపైనా ఇప్పుడు ఆసక్తికర చర్చలు జరుగుతున్నాయి. తమిళనాడు నూతన సీఎం విజయ్ ఎన్నికలకు రెండేళ్ల ముందుగానే రాజకీయ పార్టీని ప్రకటించి? రెండేళ్ల పాటు ప్రజల్లో తిరిగారు. అప్పటికే తనకున్న స్టార్ డమ్ ను, ఫ్యాన్ ఫాలోయింగ్ ను చక్కగా వినియోగించుకున్న విజయ్? ఎన్నికల్లో విజయం సాధించారు. ఈ విజయానికి దివంగత నేతలు కరుణానిధి, జయలలితల మరణాలతో ఏర్పడిన రాజకీయ శూన్యతను సద్వినియోగం చేసుకోవడంలో విజయ్ సఫలమయ్యారు. 2031 నాటికి విజయ్ పార్టీ ఓ ప్రధాన పోటీదారుగా అయితే ఉంటుందని పక్కాగా చెప్పవచ్చు.ఇక బీజేపీ నుంచి బయటకు వెళ్లేందుకు సిద్ధమైపోయిన అన్నామలై విషయానికి వస్తే.. అసలు ఆయన రాజకీయ ప్రయాణం ఎలా అన్న దానిపై ఇప్పటిదాకా స్పష్టతే లేదని చెప్పాలి. ఓ ఐపీఎస్ అధికారిగా పనిచేస్తున్న అన్నామలై? తన సివిల్ సర్వెంట్ పదవికి రాజీనామా చేసి మరీ?రాజకీయాల్లోకి వచ్చారు. వచ్చీరాగానే బీజేపీ బాటలో నడిచిన ఆయన? బీజేపీ తమిళనాడు అధ్యక్షుడి హోదాలో పలు కీలక కార్యక్రమాలకు దిగారు. బహిరంగంగా తనను తాను కొరడాతో కొట్టుకుని నిరసన వ్యక్తం చేసిన అన్నామలై దేశవ్యాప్తంగా అయితే గుర్తింపును దక్కించుకున్నారు. అయితే ఆయన భవిష్యత్తు రాజకీయ చిత్రం ఏమిటన్నది ఇప్పటికీ తెలియదనే చెప్పాలి.అన్నామలై బీజేపీని వీడే దిశగా సాగుతూ ఉంటే? ఆయనను పార్టీలోనే నిలుపుకునే దిశగా కమలం పార్టీ యత్నిస్తోంది. అయినా బీజేపీని వీడినా అన్నామలై? విజయ్ స్థాయిలో ప్రజాదరణను చూరగొంటారన్న గ్యారెంటీ అయితే లేదు. ఎందుకంటే? ఇప్పటికే ఓ రాజకీయ పార్టీలో పనిచేసిన ఆయన ఆ పార్టీని వీడి బయటకు వచ్చేందుకు యత్నిస్తూ? రాజకీలపై తనకు ఇంకా స్పష్టత రాలేదన్న విషయాన్ని తనకు తానుగానే బయటపెట్టుకున్నారు. విజయ్ కి కోట్లాది మంది ఫ్యాన్స్ ఓట్లు వేసి, వెయించి ఆయనకు గెలుపును అందిస్తే? ఆ స్థాయిలో అన్నామలైకి ఓట్లు వేసి, వేయించే వారు ఎవరన్నది ప్రశ్నార్థకం. వెరసి విజయ్ తో అన్నామలై పోలిక అసలు కుదరదని చెప్పాలి. అంతేకాకుండా? విజయ్ కి ఆయన ప్రధాన ప్రత్యర్థి అవుతారన్నది దాదాపుగా సాధ్యం కాదని చెప్పాలి.

ముందే చెప్పిన అన్నామలై

2024 లోక్ సభ ఎన్నికల సమయంలో అన్నామలై మాట్లాడుతూ.. 2026లో తమిళనాడు ఏ ఒక్క పార్టీ సొంతంగా అధికారంలోకి రాలేదని అంచనా వేశారు. ఆయన అంచనాలకు దగ్గరగా తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వచ్చాయి. ఆప్షన్-ఏ కింద తమిళనాడులో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడుతుందని అంచనా వేసిన అన్నామలై.. ఆప్షన్-బి కింద బీజేపీ గనుక వచ్చే రెండేళ్లపాటు శ్రమించి క్షేత్రస్థాయిలో నాయకులను తీర్చిదిద్దితే.. 500 రోజుల ముందు అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా అభ్యర్థులను ప్రకటిస్తే.. 2026లో ప్రజలు తమవైపు మొగ్గు చూపుతారని ఆయన అంచనా వేశారు.బీజేపీ పెద్ద రిస్క్ తీసుకొని.. ఎన్నికల నోటిఫికేషన్ అమల్లోకి రావడానికి 500 రోజుల ముందు అభ్యర్థులను ప్రకటిస్తే.. తమిళనాడులో బీజేపీకి అద్భుతమైన భవిష్యత్తు ఉంటుందని అన్నామలై 2024లోనే వ్యాఖ్యానించారు.అన్నామలై చెప్పినట్లు 2026 ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగా లేదా.. 2024 ఎన్నికల తరహాలోనే చిన్న పార్టీలతో కలిసి పోటీ చేసి 5-6 సీట్లు గెలుచుకున్నా సరే.. ఇప్పుడు తమిళనాడు ముఖచిత్రం మరోలా ఉండేదని చెప్పొచ్చు. ఒకవేళ ఒక్క సీటు గెలవలేకపోయినా సరే, 10 శాతానికి అటు ఇటుగా ఓట్లు సాధిస్తే మరుసటి ఎన్నికల నాటికి బీజేపీ పరిస్థితి ఆశాజనకంగా ఉండేది. అయితే బీజేపీ అధినాయకత్వం ఆయన మాటలను పరిగణనలోకి తీసుకోలేదు. అన్నాడీఎంకేతో పొత్తుకే ప్రాధాన్యం ఇచ్చింది. ఈపీఎస్ డిమాండ్‌తో అన్నామలైను పార్టీ అధ్యక్ష బాధ్యతల నుంచి తప్పించింది. దీంతో 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వచ్చాక.. పళనిస్వామి పేరు కూడా ఎత్తకుండా అన్నామలై ట్వీట్ చేశారు.

జాతీయ పార్టీ అయిన బీజేపీకి కొన్ని సమస్యలు కూడా ఉంటాయని అన్నామలైకు తెలుసు. తమిళనాడులో ద్రవిడ వాదంతోపాటు బీజేపీ పట్ల వ్యతిరేకత కూడా ఎక్కువే. అందుకే బీజేపీ నాయకుడిగా జనంలోకి వెళ్లడం కంటే.. సొంత పార్టీ పెట్టుకుని జాతీయవాద దృష్టి, లౌకిక భావనలతో ముందుకెళ్తే తనకు సొంతంగానే ఎదిగే అవకాశం ఉందని అన్నామలై భావించి ఉండొచ్చు. 41 ఏళ్ల తాను మరో పదేళ్ల కష్టపడితే పార్టీని అధికారంలోకి తీసుకురావడం కష్టం కాదనే అంచనాతోనే ఆయన సొంత పార్టీవైపు మొగ్గు చూపుతున్నారనే ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే డీఎంకేను దెబ్బతీసి విజయ్ నాయకత్వంలోని టీవీకే అధికారంలోకి రాగా.. మూడో స్థానానికి పరిమితమైన అన్నాడీఎంకేను అన్నామలై దెబ్బకొట్టే అవకాశం ఉంది.

# ఖజానా ఖాళీ...

## ప్రతి నెలా దాదాపు రూ.18 వేల నుంచి 20 వేల కోట్ల ఖర్చు..

హైదరాబాద్, జూన్ 4(న్యూస్ పల్స్) కాంగ్రెస్ సర్కార్.. తెలంగాణ బండిని నడపలేక దిక్కులు చూస్తోందా? ఏం చేయాలో తోచక ప్రభుత్వ పెద్దలు తలలు పట్టుకుంటున్నారా? తెలంగాణ సర్కార్‌కు ఆర్థిక కష్టాలు కొత్త తలనొప్పులు తెస్తున్నాయా? నిధుల లేమితో అభివృద్ధికి అడ్డంకులు ఏర్పడుతున్నాయా? అంటే అవుననే టాక్ వినిపిస్తోంది. ఏకంగా ఆర్థిక శాఖ మంత్రే ఎమ్మెల్యేలతో ఇటీవల చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఆర్థిక పరిపుష్టికి ఇంకా సమయం పడుతుందని..అప్పటిదాకా కొత్తగా నిధులు ఇవ్వలేమంటూ ఏకంగా ఆర్థిక మంత్రే చేతులెత్తేయడం ఇప్పుడు హాట్ టాపిక్ అయింది. ఇలా అయితే ఇక ప్రజల్లోకి వెళ్లేది ఎలా అంటూ ఆందోళన చెందుతున్నారట అధికార పార్టీ ఎమ్మెల్యేలు.తెలంగాణ సర్కార్ ఆర్థిక పరిస్థితి రోజురోజుకు దిగజారుతోంది. అవును. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఇచ్చిన రిపోర్ట్ ఇదే స్పష్టం చేస్తోంది. లోటు బడ్జెట్‌తో ఇబ్బందికర పరిస్థితులు ఉన్నట్లు కాగ్ స్పష్టం చేసింది. హామీల అమలుకు ఆర్థిక స్థితి అడ్డంకిగా మారుతోంది. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇస్తే..వాటిని అమలు చేయడం ఇప్పుడు సర్కార్‌కు సవాల్‌గా మారింది. బడ్జెట్ అంచనాలకు..వాస్తవాలకు పొంతన లేని పరిస్థితి. ప్రతి నెల రాష్ట్ర ప్రభుత్వానికి 100 రూపాయలు ఆదాయం వస్తే దాదాపు 108 రూపాయలు ఖర్చు అవుతుంది. దీని కోసం ప్రతినెల అప్పులు చేయాల్సి వస్తోంది. దీంతో కేవలం రెండున్నర ఏళ్లలోనే 4.14 లక్షల కోట్ల అప్పులను తెచ్చింది సర్కార్. గతంలో ఉన్న అప్పులకు..అసలు, వడ్డీలు కట్టలేక నడ్డి విరుగుతుంటే..మూలిగే నక్క మీద తాటి పండు పడ్డట్లుగా కొత్తగా అవుతున్న లక్షల కోట్ల అప్పులు రేవంత్ ప్రభుత్వానికి గుదిబండగా మారాయి.అటు సంక్షేమాన్ని.. ఇటు అభివృద్ధిని పరుగులు పెట్టించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరాటపడుతుంటే..రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మాత్రం అగమ్యగోచరంగా మారుతోంది. దీంతో ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు?కొత్త కొత్త పనులు, ప్రాజెక్టులు, అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేస్తూ సర్కార్ ముందుకెళ్తోంది. వాస్తవంగా ప్రతి నెల జీతాలు, పెన్షన్లు, అసలు, వడ్డీల చెల్లింపు, ఉద్యోగుల పెండింగ్ బకాయిలు, ఇతర చెల్లింపులు అన్ని దాదాపు 18 వేల నుంచి 20 వేల కోట్ల వరకు ఖర్చవుతుంది. కానీ వాస్తవ రాబడి మాత్రం కేవలం 16 నుంచి 18 వేల కోట్లలోపే ఉంటుంది. అంటే దాదాపు ప్రతి నెల సగటున రూ.2,250 కోట్ల లోటు సర్కార్ కు సవాల్ గా మారుతోంది. ప్రభుత్వం శక్తికి మించి కార్యక్రమాల అమలుకు, కొత్త అభివృద్ధి పనులను చేపట్టడం.. ఉట్టికెగరలేనమ్మ స్వర్గానికి నిచ్చెన వేసిందన్నట్లుగా తయారైంది పరిస్థితి.ఇటీవల రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కతో వివిధ జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై భట్టి చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఆరు నెలలకో, సంవత్సరానికో పరిస్థితి కుదుట పడుతుందని భట్టి తేల్చి చెప్పడంతో ఎమ్మెల్యేల గొంతులో పచ్చి వెలక్కాయ పడ్డట్లయింది. ప్రభుత్వం ఎప్పుడు ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతుందో? ఖజానా ఎప్పుడు కళకళలాడుతుందో? అప్పులు తీసుకునే అవసరం తగ్గుతుందో లేదో అనేది చూడాలి.

# గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక

## రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ నమోదును తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలి

## ఉపాధి హామీ పథకంలో ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి పనులు

## :: జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు

**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి జూన్ 04 వెంకటాపురం**99 రోజుల ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వెంకటాపూర్ మండలం కేశవాపూర్ గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు పాల్గొని గ్రామ ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.



ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలను సందర్శించి గ్రామాల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామసభలో ప్రజలు ప్రస్తావించిన సమస్యలను సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.



గ్రామాభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తామని, డీఆర్‌డీఏ, ఎంపీడీవోలు, ఎంపీఓల సమన్వయంతో జిల్లా స్థాయిలో జాబ్ క్యాలెండర్ రూపొందిస్తామని తెలిపారు. తాగునీటి ట్యాంకు నిర్మాణంతో పాటు ఇతర అభివృద్ధి పనులను సత్వరమే పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.

రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ నమోదును తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం రైతులకు అందించే పథకాల ప్రయోజనాలు సకాలంలో అందాలంటే నమోదు కీలకమని తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతు వేదికల ద్వారా రైతులకు పూర్తి సహకారం అందుబాటులో ఉంటుందని చెప్పారు.

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ప్రజలు అధికంగా పాల్గొనాలని, ఉపాధి పనుల్లో కార్మికుల భాగస్వామ్యం పెరిగితే గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వీఓ భవనాలు తదితర మౌలిక సదుపాయాల అభివృద్ధికి మరింత నిధులు లభించే అవకాశం ఉంటుందని వివరించారు.

ఈ కార్యక్రమంలో డీపీఓ వెంకయ్య, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, గ్రామ సర్పంచ్, ప్రజాప్రతినిధులు, అధికారులు, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# రేపు ఇంచర్ల అర్బన్ పార్కులో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు




**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి జూన్ 4 ములుగు** – అటవీ శాఖ ఆధ్వర్యంలో 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' కార్యాచరణ

– ముఖ్య అతిథులుగా హాజరుకానున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' లో భాగంగా ములుగు జిల్లాలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో జూన్ 1 నుండి జూన్ 12 వరకు ప్రత్యేక పర్యావరణ ఇతివృత్త కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. ఇందులో భాగంగా జూన్ 5 (రేపు) ఉదయం 7:30 గంటలకు ములుగు జిల్లాలోని ఇంచర్ల అర్బన్ పార్క్ వేదికగా ఈ ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు జరగనున్నాయి.

ఈ పర్యావరణ మహోత్సవానికి జిల్లాలోని ప్రముఖ ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. పర్యావరణ పరిరక్షణ, అడవుల విస్తరణ, మరియు ప్రకృతి సమతుల్యతను కాపాడటంపై ఈ సందర్భంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు మరియు మొక్కలు నాటే కార్యక్రమాలను చేపట్టనున్నారు. హ్యూమన్ – వైల్డ్లైఫ్ కన్ఫ్లిక్ట్ లో నష్ట పోయిన వారికి చెక్కుల పంపిణీ, పర్యావరణ హిత జ్యూట్ బ్యాగుల పంపిణీ చేయబడుతుంది.

ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా ములుగు జిల్లా అటవీ శాఖ అధికారులు కోరారు.

కార్యక్రమ వివరాలు:

తేదీ: జూన్ 5 (శుక్రవారం)

సమయం: ఉదయం 7:30 గంటలకు

వేదిక: ఇంచర్ల అర్బన్ పార్క్, ములుగు జిల్లా.

మరిన్ని వివరాల కోసం సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు:

లాయక్ హుస్సేన్, ఎఫ్ ఆర్ వో o919440291367

# ప్రకృతి సంరక్షణలో భాగస్వాములు కావాలి : పెద్దపల్లి అటవీ రేంజ్ అధికారి టి. సతీష్ కుమార్

## మంథని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు పర్యావరణ అవగాహన

## ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతుల ప్రదానం

**పెద్దపల్లి, జూన్-04, ప్రజాబలం ప్రతినిధి** :ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఇంచార్జ్ జిల్లా అటవీ అధికారి ఎం. నవీన్ రెడ్డి, ఐఎఫ్ఎస్ ఆదేశాల మేరకు మంథని రేంజ్ పరిధిలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పర్యావరణ పరిరక్షణలో అడవుల ప్రాధాన్యంపై అవగాహన కార్యక్రమం, వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు పెద్దపల్లి అటవీ రేంజ్ అధికారి టి. సతీష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ అడవులు పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని, జీవవైవిధ్య పరిరక్షణకు అటవీ సంపద ఎంతో అవసరమని అన్నారు. వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించడంలో, భూగర్భ జలాల సంరక్షణలో, స్వచ్ఛమైన గాలి అందించడంలో అడవుల ప్రాధాన్యతను వివరించారు.




పర్యావరణ పరిరక్షణలో అడవుల ప్రాధాన్యం అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు. విద్యార్థులు చిన్న వయస్సు నుంచే ప్రకృతి పరిరక్షణ పట్ల బాధ్యతాయుతమైన దృక్పథాన్ని పెంపొందించుకోవాలని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణకు కృషి చేయాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన కార్యక్రమాలను జిల్లావ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారి జి.కొమురయ్య, స్ట్రైక్ ఫోర్స్ ఎఫ్ఎస్వో ఎస్.డి. రహీమతుల్లా, ఫారెస్ట్ బీట్ అధికారులు డి.శ్రావంతి, ప్రదీప్, సహాయ శాస్త్రవేత్త పి.కనకజ్యోతి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి డి.కల్పన, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కె.రమేష్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డి. శంకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అటవీశాఖ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థుల నమోదు 10 శాతం పెంచేందుకు కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి ప్రజాబలం ప్రతినిధి**కామారెడ్డి జిల్లా గురువారం జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు (KGBVs), మోడల్ స్కూళ్లు, జూనియర్ కళాశాలల్లో విద్యార్థుల నమోదును గత ఏడాదితో పోలిస్తే కనీసం 10 శాతం పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు.

గురువారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్ నుంచి కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లు, మండల విద్యాధికారులు (MEOs), కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి ప్రవేశాల పురోగతిని సమీక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ప్రతి గ్రామం, ప్రతి వార్డులో విద్యార్థుల నమోదు కోసం ప్రత్యేక ప్రచారం నిర్వహించాలని, ప్రభుత్వ విద్యాసంస్థల్లో అందుబాటులో ఉన్న నాణ్యమైన విద్య, మౌలిక సదుపాయాలు, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజన పథకం వంటి సౌకర్యాలను ప్రజలకు వివరించాలని తెలిపారు.పాఠశాల వయస్సు పిల్లలను గుర్తించి వారిని ప్రభుత్వ విద్యాసంస్థల్లో చేర్పించేందుకు ప్రత్యేక బృందాలతో క్షేత్రస్థాయిలో పనిచేయాలని సూచించారు. డ్రాప్‌అవుట్ విద్యార్థులను తిరిగి పాఠశాలల్లో చేర్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రవేశాల ప్రక్రియపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, రోజువారీ పురోగతిని సమీక్షిస్తూ నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ పేర్కొన్నారు.టెలి కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ NV గిరి, సంబంధిత విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లు, మండల విద్యాధికారులు, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# మర్పల్లి లో ఘనంగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ జన్మదిన సంబరాలు



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి జూన్ 4(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:**మర్పల్లి మండలంలో మాజి ఎశ్రీఖ డా,, మెతుకు ఆనంద్ జన్మదినం వేడుకలు మర్పల్లి ఎతీం పార్టీ ఘనంగా నిర్వహించడం జరిగింది.ఓల్డ్ బస్టాండ్ వద్ద కేక్ కట్ చేసి ఎతీం పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి గారికి కేక్ తినిపించి ఒకరికి ఒకరు కేక్ తినిపించుకున్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి లో రోజులకు బ్రేడ్, పండ్లు పంచారు. అనంతరం వికారాబాద్ జిల్లా పార్టీ ఆఫీస్కు భారీగా వెళ్లి ఆనంద్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమం లో ఎతీం మాజి అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, మాజి ఎంపీపీ బట్టు లలిత రమేష్,ఉపాధ్యక్షులు మోహన్ రెడ్డి, కోఫ్షన్ సోహెల్,మాజి ఉపాధ్యక్షులు దేవరదేశి అశోక్, సీనియర్ నాయకులు, రమేష్,అంజన్న గౌడ్, యాదయ్య, మిత్ర, యువ నాయకుడు నీలి శ్రీకాంత్, గఫ్ఫార్, కాజా, అలీమ్, ప్రభు, మల్లయ్య, గౌరవ సర్పంచ్ లు,మాజి సర్పంచ్ లు,మాజి ఎంపీటీసీ లు, సీనియర్ నాయకులు, నాయకులు పాల్గొని పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వయించారు.



# ప్రతి గ్రామ సభలో బాలల హక్కుల పరిరక్షణకై మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి.

**గ్రామ పంచాయితీల్లోని మూడు నుండి ఆరు సంవత్సరాల వయస్సున్న పిల్లలను తల్లిదండ్రులు 100% అంగన్వాడికి పంపాలి. శ్రీనివాస్ ఎంపీడీవో**





**ఏటూరు నాగారం డివిజన్ ప్రజాబలం ప్రతినిధి జూన్ 04**గురువారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యాచరణలో భాగంగా ఏటూరునాగారం మండలంలోని శివాపురం, షాపల్లి, చిన్న బోయినపల్లి గ్రామపంచాయతీలలో గ్రామసభ నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా షాపల్లి గ్రామ సభకు విచ్చేసిన మండల అభివృద్ధి అధికారి సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి ఛ గౌరవ మంత్రి వర్యులు మన ములుగు జిల్లాను బాల్య వివాహ రహితంగా తీర్చిదిద్దడానికి సంకల్పించినందున మన ఏటూరునాగారం మండలంలో శివాపురం, షాపల్లి గ్రామ పంచాయతీల్లో మహిళాభివృద్ధి ఛ శిశు సంక్షేమ శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని ఈ గ్రామ పంచాయతీలను 100% బాల్య వివాహ రహిత గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దాలని గ్రామ పంచాయతీ పాలక వర్గం, అధికారులు మరియు ప్రజలకు సూచించారు.

శివాపురం గ్రామ పంచాయతీ గ్రామ సభకు ముఖ్య అతిథిగా హాజరైన మండల పంచాయతీ అధికారి హుస్సేన్ మాట్లాడుతూ గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలంటే ప్రజల సహకారం తప్పనిసరి అని అన్నారు.

ప్రజలంతా ఐక్యతతో శివాపురం గ్రామ పంచాయతీని "బాల్య వివాహ రహితంగా తీర్చిది జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాలని సూచించారు.

అనంతరం మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ పరిధిలోని జిల్లా బాలల పరిరక్షణ విభాగం నుండి పరిరక్షణ అధికారి ఎన్ హరికృష్ణ శివపురం మరియు షాపల్లి గ్రామ సభల్లో పాల్గొని మాట్లాడడం జరిగింది.

ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ ఏటూరునాగారం మండలంలోని శివాపురం షాపల్లిలను బాల్య వివారహిత గ్రామపంచాయతీలుగా ఎంపిక చేసినందున నేటి నుండి రాబోవు రెండు సంవత్సరాల వరకు గ్రామ పంచాయతీ పరిధిలో బాల్య వివాహాలు జరగకుండా అంతా ఏకతాటిపై నిలవాలని సూచించారు. నిబంధనలను అనుసరించి ప్రత్యేక రూపొందించడం జరుగుతుందని, ఇట్టి కార్యచరణను అనుసరించి గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహించబోవు వివిధ కార్యక్రమాల విజయవంతానికి మండల స్థాయి మరియు గ్రామస్థాయి ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఆయా కమిటీల్లో భాగస్వామ్యమైన సభ్యులు, ముఖ్యంగా ప్రజలు సహకరించాలని కోరారు.

బాల్య వివాహ రహిత గ్రామపంచాయతీ నిర్మాణంలో ముందుగా గ్రామస్థాయిలో ప్రతి ఒక్కరూ బాధ్యత వహించి గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్నటువంటి 06 నుంచి 18 సంవత్సరాల లోపు వయసున్న పిల్లలందరూ తప్పనిసరిగా బడికి వెళ్ళే విధంగా చూడాలని తెలుపడం జరిగింది. పూర్వ ప్రాథమిక విద్య అభ్యసించడం ద్వారా చిన్నారుల్లో నైపుణ్యం పెరుగుతుంది కావున గ్రామపంచాయతీ పరిధిలో 03 నుంచి 06 సంవత్సరాల వయస్సు ఉన్న చిన్నారులందరినీ 100% అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని కోరారు. అనంతరం సఖి కేస్ వర్కర్ సాధన మాట్లాడుతూ సఖి కేంద్రం ద్వారా అందించే 5 రకాల సేవలను గురించి వివరించారు.

అనంతరం జిల్లా మహిళా సాధికారిక కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ ఆర్. స్రవంతి మాట్లాడుతూ జిల్లా మహిళా సాధికారత కేంద్రం ద్వారా జిల్లాలో బాలికల విద్య ఆరోగ్య పరిరక్షణ కొరకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.

అనంతరం చైల్డ్ హెల్ప్ లైన్ కేస్ వర్కర్ వై. చంటి మాట్లాడుతూ చైల్డ్ లైన్ 1098 సేవలను గూర్చి వివరించారు.

అనంతరం ఈ గ్రామసభ కార్యక్రమాలకు సభాధ్యక్షత వహించిన శివాపురం, షాపల్లి గ్రామ పంచాయతీల సర్పంచ్ లు జబ్బ సరోజన, రాందేని నరసింహ మూర్తి రాజు లు మాట్లాడుతూ అందరి సహకారంతో తమ గ్రామ పంచాయతీలను "బాల్య వివాహ రహితంగా" తీర్చిదిద్దుతామని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం డిప్యూటీ తహసీల్దార్, శివాపురం, షాపల్లి ఉప సర్పంచ్ లు వంగపండ్ల సరిత, వావిలాల నరసింహారావు, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్, రాజ్యలక్ష్మి రెండు గ్రామ పంచాయతీల పాలకవర్గ సభ్యులు, వైసీపీసీ సభ్యులు, గ్రామ స్థాయి అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



**కామారెడ్డి ప్రజాబలం ప్రతినిధి** జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి సంతోష్ కుమార్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శంకర్ నారాయణ గురువారం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందించిన దృశ్యం.



**కామారెడ్డి ప్రజాబలం ప్రతినిధి** మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి గా ఐ.ప్రసన్న FAC గురువారం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందించిన దృశ్యం.



**కామారెడ్డి ప్రజాబలం ప్రతినిధి** బదిలీ పై వెళుతున్న మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి ప్రమీలను శాలువాతో సన్మానించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

# లక్నవరం సరస్సును సందర్శించిన జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి జూన్ 04** గోవిందరావుపేట్ గోవిందరావుపేట మండలం లక్నవరం సరస్సును గురువారం జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ లక్నవరం సరస్సు పరిసర ప్రాంతాలను,ఉయ్యాల వంతెన,పర్యాటకులకు అందుబాటులో ఉన్న సౌకర్యాలు,త్రాగునీరు, మరుగుదొడ్లు,పరిశుభ్రత,బోటింగ్ భద్రతా వంటి అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

# 33% మహిళా రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలి -- సీపీఐ సీనియర్ నాయకులు కె.స్వామి



**పెద్దపల్లి, జూన్ 4, ప్రజాబలం ప్రతినిధి :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సాధికారత కోసం చిత్తశుద్ధితో కృషి చేయాలని, చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల బిల్లును ఎలాంటి నిబంధనలు లేకుండా తక్షణమే ప్రవేశపెట్టి అమలు చేయాలని సీపీఐ సీనియర్ నాయకులు, ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి డిమాండ్ చేశారు. గురువారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్లో జరిగిన జాతీయ మహిళా సమాఖ్య 72వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్లమెంటేరియన్ గీతా ముఖర్జీ పోరాటాల ఫలితంగా వచ్చిన 33% మహిళా రిజర్వేషన్ బిల్లును నేటికీ ఆమోదించకుండా, బూటకపు వాగ్దానాలతో కేంద్ర ప్రభుత్వం మహిళలను మభ్యపెడుతోందని ఆయన విమర్శించారు. కుంటి సాకులు చెప్పకుండా వెంటనే బిల్లును ఆమోదించాలని కోరారు. దేశంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టడంలో పాలక ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆయన విమర్శించారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై జాతీయ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మరింత పోరాటాలు, ఉద్యమాలు నిర్వహించి సంఘాన్ని బలోపేతం చేయాలని ఆయన మహిళలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు మడికొండ ఓదెమ్మ మహిళా సమాఖ్య పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మహిళలు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి కనకరాజు, ఆసాల రమ, శనిగరపు తిరుమల, కరీం, శేఖర్, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమోషనల్ గా పెద్ది... ఏడిపించేసేన రామ్ చరణ్...




హైదరాబాద్, జూన్ 4, రామ్ చరణ్, జాన్వీ కపూర్ జంటగా తెరకెక్కిన సినిమా ‘పెద్ది’. మైత్రి మూవీ మేకర్స్ సమర్పణలో వృద్ధి సినిమాస్ బ్యానర్ పై వెంకట సతీష్ కిలారు నిర్మాణంలో బుచ్చిబాబు సాన దర్శకత్వంలో ఈ సినిమా భారీ బడ్జెట్ తో తెరకెక్కింది. జగపతి బాబు, శివరాజ్ కుమార్, దివ్యేందు శర్మ.. పలువురు వివిధ పరిశ్రమల స్టార్స్ ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటించారు.

కథ విషయానికొస్తే..

ఈ కథ అంతా 1990 ల్లో సాగుతుంది. పెద్ది(రామ్ చరణ్), మరికొంతమంది జనాలు విజయనగరం పక్కన ఓ కొండ కింద ఉంటారు. ఆ ఊరి వాళ్లంతా కొండలు, అడవులు దాటి విజయనగరం వచ్చి ఓ బెల్లం ఫ్యాక్టరీలో పని చేసుకుంటారు. వీళ్లకు, వీళ్ళ ఊరికి అసలు గవర్నమెంట్ గుర్తింపు ఉండదు. అసలు వీళ్ళు జనాభా లెక్కల్లోనే ఉండరు. ఆ ఊరి మీద నుంచి ఒక ట్రైన్ రూట్ ఉంటుంది. ఆ ఊరి కోసం అక్కడ ట్రైన్ ఆగాలని అప్పలసూరి (జగపతిబాబు) ప్రయత్నాలు చేస్తూనే ఉంటాడు. పెద్ది మంచి క్రికెట్ ప్లేయర్ కావడంతో అతన్ని వేలంపాట పాడుకొని రాంబుజ్జి(దివ్యేందు శర్మ) మరికొంతమంది క్రికెట్ పందాలు వేసుకుంటారు. అచ్చాయమ్మా(జాన్వికపూర్)ని చూడగానే ఇష్టపడతాడు పెద్ది. రాజకీయ గొడవలతో ఆమెని అందరిముందు బట్టలు ఊడదీసి పరువుపోగొట్టాలని ప్లాన్ చేయడంతో రాంబుజ్జి, అతని మనుషులను కొడతాడు పెద్ది. దీంతో వాళ్లంతా కలిసి క్రికెట్ లో పెద్ది పరువు తీస్తారు. పెద్దిలోని ఆట స్ఫూర్తిని గమనించిన గౌరినాయుడు కుస్తీ నేర్చుకొమ్మని పిలుస్తాడు. మరి పెద్ది కుస్తీ నేర్చుకుంటాడా? పెద్ది ఊరికి, అక్కడ మనుషులకు గుర్తింపు వస్తుందా? ఆ ఊరికి రైల్వే స్టేషన్ వస్తుందా? దానికోసం పెద్ది ఏం చేసాడు? అచ్చాయమ్మా ? పెద్ది ప్రేమకథ ఏమైంది? ఇవన్నీ తెలియాలంటే తెరపై చూడాల్సిందే..

పెద్ది సినిమాపై ముందు నుంచి భారీ అంచనాలు ఉన్నాయి. రిలీజ్ చేసిన గ్లింప్స్ తో హీరో ఎలివేషన్స్, కమర్షియల్, స్పోర్ట్స్ డ్రామా అనుకున్నారు. అయితే ఇది కమర్షియల్ సినిమా అనేకన్నా ఒక ఎమోషనల్ స్ఫూర్తినిచ్చే స్పోర్ట్స్ డ్రామా సినిమా అని చెప్పొచ్చు. ఈ కథ అంతా ఓ ఒలంపిక్ అసోసియేషన్ ఆఫీసర్ కి పెద్ది ఊరు అతను చెప్పడంతో ఫ్లాష్ బ్యాక్ లో సాగుతుంది. ఫస్ట్ హాఫ్ అంతా పెద్ది, అతని ఊరు, అతని మనుషుల పరిచయం, వాళ్ళ బాధలు, పెద్ది క్రికెట్ ఆటలు, అచ్చాయమ్మా కథ, రాంబుజ్జి గొడవలతో, అప్పలసూరి ట్రైన్ కోసం చేసే ప్రయత్నాలతో సాగుతుంది. ఇంటర్వెల్ కి కుస్తీ నేర్చుకోడానికి సిద్ధమయ్యాడు అని ఓ పవర్ ఫుల్ సీన్ తో హైప్ ఇస్తారు. ఇక సెకండ్ హాఫ్ పెద్ది కుస్తీ ఎలా ఆడాడు, తన ఊరికి స్టేషన్ ఎలా తెచ్చాడు అని ఎమోషనల్ గా సాగుతుంది. క్రికెట్, కుస్తీ, రన్నింగ్.. అన్ని గేమ్స్ కూడా హీరో గెలుస్తాడా లేదా అనే సస్పెన్స్ అయితే బాగా మెయింటైన్ చేసారు. హీరోకి బోలెడన్ని ఎలివేషన్స్ ఉన్నాయి. ఫ్యాన్స్ కి ఈ విషయంలో పండగే. ఇక సెకండ్ హాఫ్ లో ఎమోషనల్ సీన్స్ అన్ని కూడా చాలా బాగా పండాయి. ప్రీ క్లైమాక్స్ లో ఓ సీన్, ఆ తర్వాత క్లైమాక్స్ వరకు అలాంటి సీన్స్ స్టార్ హీరో చేయడానికి ధైర్యం కావాలి. చరణ్ ఆ సీన్స్ చేయడమే కాదు చేసి ఏడిపించాడు కూడా. కచ్చితంగా మాములు ప్రేక్షకులు సెకండ్ హాఫ్ లో ఓ రెండు సీన్స్ కి కన్నీళ్లు పెడతారు. యాక్షన్ సీక్వెన్స్, కుస్తీ పోటీలు చాలా బాగా డిజైన్ చేసారు. విజయనగరం కోడి రామ్మూర్తి నాయుడు రిఫరెన్స్ లు ఉంటాయి. జాన్వీ పోర్షన్స్ కొంత చిరాకు తెపిస్తాయి. ఆమె పోర్షన్ కొంత కట్ చేసినా పర్వాలేదు అనిపిస్తుంది. ఇక ఐటెం సాంగ్ అక్కర్లేకపోయినా పెట్టారు. ఐటెం సాంగ్ తీసేస్తే బెటర్ అనిపిస్తుంది. జాన్వీ ? చరణ్ లవ్ ట్రాక్ సరిగ్గా రాసుకోలేదు. సింపుల్ గా తేల్చేసారు. సెకండ్ హాఫ్ లో కుస్తీ ఎపిసోడ్స్ లో కొంత ల్యాగ్ ఉంటుంది. జగపతి బాబు పాత్ర ఇంకాసేపు ఉంటే బాగుండు అనిపిస్తుంది. అక్కడక్కడా డబల్ మీనింగ్ డైలాగ్స్ కాస్త ఇబ్బంది పెడతాయిచరణ్ ఫ్యాన్స్ కి అయితే పండగే. మెగా ఫ్యాన్స్ చరణ్ ని చూసి గర్వపడతారు. ఫ్యామిలీలతో కలిసి ఈ సినిమా చూడొచ్చు. స్పోర్ట్స్ పర్సన్స్ కి ఈ సినిమా చాలా కనెక్ట్ అవుతుంది. కుస్తీ పోటీల సీన్స్, క్రికెట్, క్లైమాక్స్ తో నార్త్ లో కూడా ఈ సినిమా బాగా కనెక్ట్ అవుతుంది. అసలు ఒక ఆటగాడు ఎలా ఉండాలి, ఆట అంటే ఏంటి? దేశానికి ఆటలు ఎంత ఇంపార్టెంట్? ఆటలు మనిషికి ఎంత ఇంపార్టెంట్ అనే విషయాలు, ఆటల గురించి గొప్పగా చెప్పారు. రామ్ చరణ్ మరోసారి తన పర్ఫార్మెన్స్ తో అదరగొట్టేసాడు. మూడు ఆటలకు కావలసినట్టు తన బాడీని మార్చుకోవడానికి చాలా కష్టపడ్డాడు. యాక్షన్ సీక్వెన్స్, డ్యాన్స్ లతోనే మెప్పించడమే కాదు ఎమోషనల్ సీన్స్ తో ఏడిపించేసాడు చరణ్. మరోసారి తండ్రిని మించిన తనయుడు అనిపించుకున్నాడు చరణ్. అసలు ఇలాంటి కథ, ఇలాంటి క్లైమాక్స్ ఓ తెలుగు స్టార్ హీరో చేయడం అంటే కష్టమే కానీ చరణ్ ఒప్పుకొని చాలా ధైర్యం చేసాడు. చరణ్ బాడీ ట్రాన్స్ఫర్మేషన్ అయితే వేరే లెవల్. ఇప్పుడు చాలా మందికి అది ఒక టెక్స్ట్ బుక్. జాన్వీ కపూర్ ఇందులో కూడా అందాల ఆరబోతకు మాత్రమే. ఒకటి రెండు ఎమోషనల్ సీన్స్ చేసినా అవి అంతగా పండలేదు. దివ్యేందు శర్మ నెగిటివ్ షేడ్స్ లో బాగా మెప్పించాడు. శివరాజ్ కుమార్ కుస్తీ కోచ్ గా చాలా బాగా నటించారు. జగపతి బాబు అయితే అప్పలసూరి పాత్రలో అదరగొట్టేసాడు. బట్టలు తీసేసి బురదలో పడేసే ఓ సీన్ లో అయితే జగపతి బాబు జీవించేసాడు. ఉపేంద్ర లిమియే కూడా చాలా బాగా నటిం చారు. శృతిహాసన్ ఐటెం సాంగ్ లో మెరిపించింది. చరణ్ తల్లి పాత్రలో విజి చంద్రశేఖర్ అక్కడక్కడా కనిపించి పర్వాలేదనిపించింది. బొమన్ ఇరాని, సత్య, చమ్మక్ చంద్ర, తారక్ పొన్నప్ప, అర్జున్ అంబటి, శ్రీకాంత్ అయ్యంగార్, జాన్ విజయ్, రవి కిషన్, రాజత్వ దుత్త, ఆడుకాలం నరేన్, మహేష్.. మిగిలిన నటీనటులు వారి పాత్రల్లో బాగానే నటించారు. ఈ సినిమా సాంకేతికంగా మాత్రం హై స్టాండర్డ్స్ మైంటైన్ చేసింది. సినిమాటోగ్రఫీ విజువల్స్ చాలా బాగున్నాయి. రత్నవేలు ఈ సినిమాకు తన విజువల్ తో, సినిమాటిక్ షాట్స్ తో ప్రాణం పోసాడు. ఏఆర్ రహమాన్ బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ చాలా బాగా ఇచ్చారు. అసలు ఈ బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ రహమనే ఇచ్చాడా అనే సందేహం రాక మానదు. పాటలు సినిమా కంటే ముందే హిట్ అయిన సంగతి తెలిసిందే. విజువల్ పరంగా కూడా పాటలు చాలా బాగున్నాయి. ఊరు, సాంగ్స్ లో లొకేషన్స్ చాలా అందంగా, అద్భుతంగా ఉన్నాయి. సెట్స్ కూడా బాగా వేశారు ఆర్ట్ డిపార్ట్మెంట్. ఎడిటింగ్ విషయంలో ఐటెం సాంగ్, అక్కడక్కడా కొంత ల్యాగ్ సీన్స్ కట్ చేయాల్సింది. పెద్ది క్రికెటర్, కుస్తీ రెండు ఆటగాడిగా ఒకేసారి కనిపించే సీన్స్, కొన్ని ఎడిటింగ్ కట్స్ మాత్రం చాలా బాగున్నాయి. ఇక దర్శకుడు తమ ఊరికి గుర్తింపు తీసుకురావాలి అనే పాత కథకు స్పోర్ట్స్ జోడించి దాని కోసం హీరో ఏం చేసాడు అని ఒక స్ఫూర్తిని ఇచ్చేవిధంగా, ఎమోషనల్ గా రాసుకొని కమర్షియల్ అంశాలను జోడించాడు. డైలాగ్స్ బాగా రాసారు. కొన్ని డైలాగ్స్ ఆలోచింపచేస్తాయి. నిర్మాణ పరంగా మాత్రం సినిమాకు భారీగానే ఖర్చుపెట్టినట్టు తెరపై కనిపిస్తుంది. మొత్తంగా ‘పెద్ది’ ఊరు, తన మనుషులకు గుర్తింపు కోసం ఒక ఆటగాడిగా ఏం చేసాడు? అందరిలో ఎలా స్ఫూర్తి నింపాడు అని కమర్షియల్ గా ఎమోషనల్ గా తెరకెక్కించారు. ఈ సినిమాకు 3.5 రేటింగ్ ఇవ్వొచ్చు.

## అరుణాచలం బాలికపై గ్యాంగ్ రేప్

హైదరాబాద్, జూన్ 4 అరుణాచల గిరి ప్రదక్షిణ బాటలో కేవలం ఒక రోజు వ్యవధిలోనే ఇద్దరు యువతులపై ఒకే దండగుల ముఠా అత్యంత అమానుషంగా సామూహిక అత్యాచారానికి పాల్పడింది. మే 30న ఒక వివాహితపై, ఆ మరుసటి రోజు మే 31న మరో 23 ఏళ్ల యువతిపై మారణాయుధాలతో దాడి చేసి, సమీపంలోని అటవీ ప్రాంతంలోకి లాక్కెళ్లి ఈ ఘాతుకానికి ఒడిగట్టారు. అంతటితో ఆగకుండా బాధితులను నగ్నంగా వీడియోలు తీసి, డబ్బుల కోసం బ్లాక్‌మెయిల్ చేయడం, నగలు దోచుకోవడం వంటి దారుణాలు భక్తుల భద్రత ఏ స్థాయిలో ఉందో అద్దం పడుతోంది. పోలీసులు ఈ కేసులో ఇప్పటివరకు 8 మందిని అరెస్ట్ చేసినప్పటికీ, పవిత్ర క్షేత్రంలో ఇలాంటి నేరాలు జరగడం తీవ్ర కలకలం రేపుతోంది. గడిచిన కొన్నేళ్లుగా అరుణాచలానికి వచ్చే భక్తుల సంఖ్య లక్షల కు చేరింది. ముఖ్యంగా ప్రతి పౌర్ణమికి గిరి ప్రదక్షిణ చేసేందుకు భక్తులు పోటెత్తుతున్నారు. అయితే, దానికి అనుగుణంగా స్థానిక యంత్రాంగం మౌలిక వసతులు కానీ, సీసీటీవీ కెమెరాల నిఘా కానీ, తగినంత పోలీసు బలగాలను కానీ ఏర్పాటు చేయడంలో పూర్తిగా విఫలమైందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. 14 కిలోమీటర్ల పొడవైన గిరి ప్రదక్షిణ మార్గంలో కొన్ని ప్రాంతాలు, బైపాస్ రోడ్లు రాత్రి వేళల్లో పూర్తి చీకటి మయంగా మారుతున్నాయి. ఈ అంధకారాన్నే ఆసరాగా చేసుకుని స్థానిక జులాయిలు, గంజాయి ముఠాలు భక్తులను టార్గెట్ చేస్తున్నాయి. అరుణాచలానికి వచ్చే భక్తులలో అత్యధిక శాతం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక వంటి ఇతర రాష్ట్రాల నుంచే వస్తున్నారు. స్థానిక భాష రాకపోవడం ఇతర రాష్ట్రాల భక్తులకు ఒక పెద్ద శాపంగా మారుతోంది. గిరి ప్రదక్షిణ దారిలో ఆటో డ్రైవర్లు, లాడ్జీల నిర్వాహకులు, చిరువ్యాపారులు భక్తులను నిలువునా దోచుకుంటున్నా ప్రశ్నించే నాథుడు కరువయ్యాడు. భాషా సమస్య వల్ల భక్తులు ఏదైనా ఆపద వస్తే స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయడానికి కూడా వెనుకాడాల్సి వస్తోంది. ఇతర రాష్ట్రాల యాత్రికుల పట్ల స్థానిక సిబ్బంది చూపే ఉపేక్షా భావం వల్లే నేరస్థులకు మరింత ధైర్యం పెరుగుతోందనే ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి.

ప్రభుత్వం అలర్ట్ – సీఎం విజయ్ కఠిన ఆదేశాలు

ఈ అమానుష ఘటనలపై తమిళనాడు వ్యాప్తంగా తీవ్ర నిరసనలు వ్యక్తమవడంతో నూతన ముఖ్యమంత్రి విజయ్ తీవ్రంగా స్పందించారు. అరుణాచలం ఘటనపై ఉన్నత స్థాయి నివేదిక కోరిన సీఎం, నిందితులపై కఠిన చట్టాల కింద చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మహిళల రక్షణ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేస్తూ.. గిరి ప్రదక్షిణ మార్గమంతటా అదనపు పోలీసు బలగాలతో అవుట్ పోస్టులను, నిరంతర పెట్రోలింగ్‌ను ఏర్పాటు చేయాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. భక్తిభావంతో వచ్చే లక్షలాది మంది యాత్రికుల నమ్మకాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. కేవలం పౌర్ణమి రోజుల్లోనే కాకుండా నిరంతరం గిరి ప్రదక్షిణ దారి పొడవునా హై-రిజల్యూషన్ సీసీ కెమెరాలు, రాత్రి వేళల్లో హైమాస్ట్ లైట్లు, నిరంతర రౌండ్-ది-క్లాక్ పోలీసు నిఘా ఉంచితేనే భవిష్యత్తులో ఇలాంటి దారుణాలు పునరావృతం కాకుండా అడ్డుకోగలరు.

## ఇవాళ సైకిల్ ఎక్కనున్న చంద్రబాబు

విజయవాడ, జూన్ 4 ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలుగుదేశం పార్టీ ఒక మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అనే సందేశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు రాష్ట్రవ్యాప్తంగా ‘సైకిల్ యాత్ర’ నిర్వహించనున్నట్లు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు విశాఖపట్నంలో హెలిప్యాడ్ నుంచి తన విడిది కేంద్రం వరకు సైకిల్‌పై ప్రయాణిస్తారని ఆయన తెలిపారు. గురువారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పల్లా శ్రీనివాసరావు మాట్లాడారు. “ప్రపంచం నేడు వాతావరణ మార్పులు, పెరుగుతున్న కాలుష్యం, తగ్గుతున్న పచ్చదనం వంటి అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. పర్యావరణాన్ని కాపాడటం కేవలం ప్రభుత్వాల బాధ్యతే కాదు, ఇందులో ప్రజల భాగస్వామ్యం కూడా ఎంతో అవసరం. ఈ ఆలోచనతోనే పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేందుకు టీడీపీ సైకిల్ యాత్రకు శ్రీకారం చుట్టింది” అని ఆయన వివరించారు. సైకిల్ వినియోగం వల్ల కాలుష్యం, ఇంధన వినియోగం తగ్గడమే కాకుండా ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని పల్లా పేర్కొన్నారు. చిన్న ప్రయత్నాలే పెద్ద మార్పులకు నాంది పలుకుతాయని, రాష్ట్రవ్యాప్తంగా పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తమ రోజువారీ కార్యక్రమాలకు సైకిళ్లను వినియోగించి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను చాటాలని ఆయన పిలుపునిచ్చారు.

## త్వరలో ఇండియాకు వస్తా...

హైదరాబాద్, జూన్ 4 పరారీలో ఉన్న లలిత్ మోడీ, భారత్‌కు తిరిగి రావడం, చట్టపరమైన విషయాల గురించి క్లియర్ గా మాట్లాడారురు. “నేను పారిపోవడం లేదు. ఈ రోజు నా స్నేహితులలో చాలా మంది అధికారంలో ఉన్నారని చెప్పాను, కానీ నేను సహాయం కోసం ఎవరికీ ఎప్పుడూ ఫోన్ చేయలేదు” అని అన్నారు. నేను మోదీ చాలా క్లోజ్‌గా ఉండే వాళ్లమని ఎప్పుడూ క్రికెట్ గురించి మాత్రమే మాట్లాడుకునే వాళ్లమని వివరించారు. ఐపీఎల్ మాజీ ఛైర్మన్, పరారీలో ఉన్న లలిత్ మోడీ, భారతదేశానికి తిరిగి రావడం, చట్టపరమైన విషయాలతో సహా పలు అంశాలపై ఇంటర్వ్యూలో మాట్లాడారు. తనపై బలమైన కేసు ఉంటే, తాను కోర్టుకు వెళ్లేవాడినని పేర్కొన్నారు. లలిత్ మోడీ భారత న్యాయ ప్రక్రియను కూడా ప్రశ్నించారు. “నేను ఏ చట్టం నుంచీ పారిపోవడం లేదు. నాపై పక్కా కేసు ఉండి ఉంటే, అది 17 ఏళ్లలోపే కోర్టుకు చేరి ఉండేది.” ఇప్పటి వరకు తనపై ఎలాంటి క్రిమినల్ శిక్ష పడలేదని ఆయన పేర్కొన్నారు. “నేను ఏదైనా తప్పు చేసి ఉంటే, చర్య తీసుకుని ఉండేవారు.”పరారీలో ఉన్న లలిత్ మోడీ తన సమస్య భారత ప్రభుత్వంతో కాదని, న్యాయ ప్రక్రియలోని నెమ్మదితోనే ఉందని పేర్కొన్నారు. చాలా కేసుల్లో నిజం బయటపడటానికి సంవత్సరాలు పడుతుందని ఆయన అన్నాడు. నెమ్మదైన న్యాయ ప్రక్రియే ఒక శిక్షగా మారుతుందని అన్నారు. ఐపీఎల్ మాజీ ఛైర్మన్ లలిత్ మోడీ ఐపీఎల్ గురించి మాట్లాడుతూ, “వ్యవస్థ అంగీకరించినా, అంగీకరించకపోయినా, నేను ఈ ఆటను, లీగ్‌ను చాలా నిశితంగా చూస్తున్నాను.” “ఈ రోజు నా ప్రాధాన్యత నా కుటుంబం, నా పిల్లలే. నా వల్ల, వారు ఊహించలేని పరిస్థితులను ఎదుర్కొన్నారు. ఐపీఎల్ కూడా నాకు బిడ్డతో సమానం” అని అన్నారు. అధికార పార్టీతో తనకున్న సాన్నిహిత్యం గురించి లలిత్ మోదీ మాట్లాడుతూ, “ఈ రోజు నా స్నేహితుల్లో చాలా మంది అధికారంలో ఉన్నారు, కానీ నేను సహాయం కోసం ఎవరికీ ఫోన్ చేయలేదు. 17 ఏళ్లలో, నా స్వలాభం కోసం నేను ఏ రాజకీయ సంబంధాలను ఉపయోగించుకోలేదు.” అని అన్నారు. “నేను కోరుకుంటే చాలా మందికి ఫోన్ చేసి ఉండొచ్చు, కానీ నేను ఎవరినీ సహాయం అడగలేదు.” అని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని గొప్ప క్రికెట్ అభిమానిగా మాజీ ఐపీఎల్ ఛైర్మన్,క్రికెట్ నిర్వాహకుడు లలిత్ మోడీ అభివర్ణించారు. తనకు, ప్రధాని మోదీకి మధ్య జరిగే చర్చల్లో ఎక్కువ భాగం అహ్మదాబాద్‌లో క్రికెట్ మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ఉండేవని అన్నారు. గుజరాత్‌లో క్రికెట్ అభివృద్ధిపై ప్రధాని మోదీ ఎల్లప్పుడూ ఉత్సాహంగా ఉండేవారని చెప్పారు.”మా సంభాషణలు కేవలం క్రికెట్ గురించే ఉండేవి,” అని లలిత్ మోడీ అన్నారు, “నరేంద్ర మోదీ క్రికెట్ అభిమాని. ఆయనకు అహ్మదాబాద్‌లోని క్రికెట్ మౌలిక సదుపాయాలపై ఆసక్తి ఉండేది, మా చర్చలు క్రికెట్‌కే పరిమితమయ్యాయి.” “నేను నరేంద్ర మోదీకి సన్నిహితంగా ఉండేవాడిని, కానీ ఆ సాన్నిహిత్యం క్రికెట్ విషయంలోనే కానీ రాజకీయాల విషయంలో కాదు.” అని స్పష్టం చేశారు. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం గురించి ఇటీవల చేసిన ప్రకటనల తర్వాత లలిత్ మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు . అవకాశం ఇస్తే, ప్రేక్షకులకు మెరుగైన వీక్షణా అనుభవాన్ని అందించడానికి ఆ స్టేడియంను కూల్చివేసి తిరిగి నిర్మిస్తానని ఆయన పేర్కొన్నారు. ప్రపంచంలోని ప్రముఖ క్రికెట్ స్టేడియంలలో ఒకటిగా పరిగణించే ఈ మైదానంపై ఆయన చేసిన వ్యాఖ్యలు చర్చకు దారితీశాయి.

’నేను స్టేడియంను విమర్శించలేదు’

తాను స్టేడియంను విమర్శించలేదని, భారత క్రీడా మౌలిక సదుపాయాల కోసం ఒక పెద్ద దార్శనికత గురించి మాట్లాడుతున్నానని లలిత్ మోడీ అన్నారు. “ఈ రోజు ఇది భారత్‌లోనే అత్యుత్తమ స్టేడియం, కానీ అది సరిపోదు. నేను దానిని కూల్చివేస్తానని చెప్పాను. నేను దానిని కూల్చివేయడం గురించి మాట్లాడితే, ఇతర స్టేడియంలను కూడా కూల్చివేయాల్సి వస్తుంది. ఈ రోజు ఇది భారత్‌లోనే అత్యుత్తమ స్టేడియం అని నేను స్పష్టంగా చెప్పాను. కానీ నేను అంతర్జాతీయ స్థాయి అభిమానుల అనుభవాన్ని అందించాలనుకుంటే, నేను దానిని కూడా పునర్నిర్మిస్తాను.” అని పేర్కొన్నారు. భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ)కి నేడు ఉన్న ఆర్థిక శక్తి, ప్రపంచవ్యాప్తంగా ఉన్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ప్రపంచంలోని అత్యంత ప్రతిష్టాత్మక క్రీడా మైదానాలకు దీటుగా దేశంలో స్టేడియాలను నిర్మించాలని లలిత్ అన్నారు. “ఈ రోజు వెంబ్లీ స్టేడియం, లార్డ్స్, బార్సిలోనా క్యాంప్ నౌ, మాంచెస్టర్ యునైటెడ్ ఓల్డ్ ట్రాఫోర్డ్, మాంచెస్టర్ సిటీ ఎతిహాద్ స్టేడియంలను చూడండి. అవన్నీ మన స్టేడియాల కంటే ఎంతో ఉత్తమమైనవి. ఈ రోజు బీసీసీఐ వద్ద గతంలో కంటే ఎక్కువ డబ్బు ఉంది, కాబట్టి మనం మరింత పెద్ద స్థాయిలో ఆలోచించాలి.” అని సూచించారు.

# తార కళాశాలలో దోస్తు ద్వారా డిగ్రీలో ప్రవేశాలకు చివరి అవకాశం...



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 04 (ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:** సంగారెడ్డి/తారా ప్రభుత్వ కళాశాల, సంగారెడ్డిలో దోస్త్ ద్వారా డిగ్రీ లోని వివిధ కోర్సులలో అడ్మిషన్లు పొందుటకు దోస్తు మూడవ దశ అడ్మిషన్లు జరుగుతున్నాయని,ఇది చివరి అవకాశం అని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ప్రవీణ తెలిపినారు,తారా ప్రభుత్వ కళాశాల, సంగారెడ్డిలో డిగ్రీలో అడ్మిషన్లకై దోస్త్ ద్వారా రెండవ దశలో సీట్లు వచ్చినవారు తమ సీటును రిజర్వేషన్ చేసుకొనుటకు ఆన్లైన్ సెంటర్ల ద్వారా గాని,మీసేవ ద్వారా గాని రేపటి లోపు సెల్ఫ్ రిపోర్టింగ్ చేసుకోవాలని,లేనిచో వారి సీటు రద్దవుతుందని తెలిపినారు. తారా కళాశాల తెలంగాణలోని ఉన్నతమైన పది కళాశాలలో ఒకటని,ఈ కళాశాలలో బి.ఏ; బి.ఎస్సి. లైఫ్ సైన్సెస్,బి.ఎస్సి. ఫిజికల్ సైన్సెస్,బి.సి.ఏ, బి.బి.ఏ.,బీ.కాం, కంప్యూటర్స్ వంటి కోర్సులతోపాటు ఉపాధిని కల్పించే బీకాం (బి.ఎఫ్.ఎస్.ఐ)బీ.కాం.(హెచ్.ఆర్); బి.బి.ఏ. (రిటైలింగ్) మరియు బి.ఫార్మసీ. కోర్సులు అందుబాటులో ఉన్నాయని,ఈ కోర్సులను బోధించడానికి అత్యధిక అనుభవము కలిగిన అధ్యాపక బృందం అందుబాటులో ఉందని తెలిపినారు. ఈ కళాశాలలో అడ్మిషన్ పొందిన వారికి ఎన్సిసి, ఎన్.ఎస్.ఎస్., క్రీడల వంటి సదుపాయాలతో పాటు విద్యార్థులు రాష్ట్ర ,జాతీయ స్థాయి శిబిరాలలో పాల్గొనుటకు అవకాశం ఉందని తెలిపినారు. కళాశాలలో సైన్స్ విద్యార్థులకు ఆధునిక సదుపాయాలు కలిగిన లాబరేటరీ సదుపాయాలు ఉన్నాయని, కంప్యూటర్ విద్యార్థులకు పూర్తి సదుపాయాలతో కంప్యూటర్ ల్యాబ్లు ఉన్నాయని, విద్యార్థులకు జిమ్ సదుపాయం కూడా అందుబాటులో ఉందని తెలిపారు. వీటన్నింటితో పాటు అన్ని కోర్సులకు సంబంధించిన పుస్తకాలు పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలతో అతిపెద్ద లైబ్రరీ సదుపాయం బాటులో ఉందని, వీటన్నింటితో పాటు ఎస్సీ ,ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు స్కాలర్షిప్ సదుపాయం ఉందని, మరియు పదవ తరగతి, ఇంటర్మీడియట్ ప్రభుత్వ పాఠశాల, మరియు కళాశాలలో చదివిన అమ్మాయిలకు అజిత్ ప్రేమ్ జీ ఫౌండేషన్ సంవత్సరానికి 30 వేల స్కాలర్షిప్ సదుపాయాన్ని అందిస్తున్నదని, అదే విధంగా అమ్మాయిలకు సంవత్సరానికి రూ10,000 వరకు మలబార్ గోల్డ్ స్కాలర్షిప్ సదుపాయం అందుబాటులో ఉందని తెలిపినారు,కావున దోస్తు ద్వారా మూడవ దశ అడ్మిషన్ల ప్రక్రియ ఈనెల 15వ తారీకు వరకు ఉందని, డిగ్రీ చదివే విద్యార్థులు తారా కళాశాలకు మొదటి ప్రాధాన్యతను ఇచ్చి అడ్మిషన్ పొందాలని తెలిపినారు. దోస్తు ద్వారా డిగ్రీలో అడ్మిషన్ పొందడానికి ఇదే చివరి అవకాశం అని, విద్యార్థులు దీనిని గమనించి తారా కళాశాలలో మూడవ దశ అడ్మిషన్లలో మొదటి ప్రాధాన్యతను ఇవ్వాలని తెలిపినారు,తారా కళాశాల సంగారెడ్డి జిల్లాలోని ఐడి కళాశాలని, ఈ కళాశాలకు జాతీయస్థాయి న్యాప్ ఏ ప్లస్ గ్రేడ్ లభించిందని, అత్యున్నతమైన విలువలు కలిగిన, అనుభవము కలిగిన అధ్యాపక బృందం కలిగినటువంటి ఈ కళాశాలలో విద్యార్థులు అడ్మిషన్ పొందాలని తెలిపినారు,దోస్తు ద్వారా మూడవ దశ అడ్మిషన్లు ఈనెల 15వ తేదీ చివరి అవకాశం అని పేర్కొన్నారు,ఏవైనా సందేహాలు ఉంటే అభ్యర్థులు నేరుగా కళాశాలను సందర్శించి వారి సందేహాలను నివృత్తి చేసుకోవాలని పేర్కొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక

### రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ నమోదును తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలి

### ఉపాధి హామీ పథకంలో ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి పనులు

### :: జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు



వెంకటాపూర్ మండలం ములుగు జిల్లా గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తామని, రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ నమోదును తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలని,ఉపాధి హామీ పథకంలో ప్రజల భాగస్వామ్యంతో గ్రామాల్లో అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అన్నారు.

99 రోజుల ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వెంకటాపూర్ మండలం కేశవాపూర్ గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు



పాల్గొని గ్రామ ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలను సందర్శించి గ్రామాల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామసభలో ప్రజలు ప్రస్తావించిన సమస్యలను సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

గ్రామాభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తామని, డీఆర్డీఏ, ఎంపీడీవోలు, ఎంపీఓల సమన్వయంతో జిల్లా స్థాయిలో జాబ్ క్యాలెండర్ రూపొందిస్తామని తెలిపారు. తాగునీటి ట్యాంకు నిర్మాణంతో పాటు ఇతర అభివృద్ధి పనులను సత్వరమే పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.

రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ నమోదును తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం రైతులకు అందించే పథకాల ప్రయోజనాలు సకాలంలో అందాలంటే నమోదు కీలకమని తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతు వేదికల ద్వారా రైతులకు పూర్తి సహకారం అందుబాటులో ఉంటుందని చెప్పారు.

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ప్రజలు అధికంగా పాల్గొనాలని, ఉపాధి పనుల్లో కార్మికుల భాగస్వామ్యం పెరిగితే గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వీఓ భవనాలు తదితర మౌలిక సదుపాయాల అభివృద్ధికి మరింత నిధులు లభించే అవకాశం ఉంటుందని వివరించారు.

ఈ కార్యక్రమంలో డీపీఓ వెంకయ్య, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, గ్రామ సర్పంచ్, ప్రజాప్రతినిధులు, అధికారులు, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# కోనాపూర్‌లో బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 04(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:** సదాశివపేట/మండల పరిధిలో కోనాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు శివకుమార్ గౌడ్ తండ్రి ఆంజనేయులు గౌడ్ ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు,అలాగే కోనాపూర్ గ్రామ మాజీ ఎంపీటీసీ కోక సుశీల



అనారోగ్యంతో మరణించిన నేపథ్యంలో ఆమె కుటుంబ సభ్యులను కూడా కలిసి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు,ఈ సందర్భంగా మరణాలకు సంబంధించిన వివరాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ వారి కుటుంబాలకు ధైర్యం చెప్పారు. ఈ క్లిష్ట సమయంలో బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పిస్తూ, మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు,ఎమ్మెల్యే వెంట సదాశివపేట మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పెద్దగొల్ల ఆంజనేయులు కార్యదర్శి అరిపోద్దిన్, కోనాపూర్ గ్రామ సర్పంచ్ అనిల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు శివకుమార్, సంగమేశ్వర్, గ్రామ శాఖ అధ్యక్షుడు భాస్కర్, నాయకులు మనోహర్, అంజయ్య,మల్లేశం, సిద్దన్న, లియాసత్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికే వార్డు సభలు - చైర్మన్ యూనుస్, కమిషనర్ ప్రభాకర్





**జహీరాబాద్, జూన్ 4 ప్రజా బలం ప్రతినిధి:** జహీరాబాద్ మున్సిపల్ పరిధిలో ప్రజల సమస్యలను పరిష్కరించేందుకే వార్డుల వారీగా సభలు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ ప్రభాకర్, చైర్మన్ యూనుస్ పేర్కొన్నారు. వార్డు సభల్లో భాగంగా మున్సిపల్ పరిధిలోని 1,16,17,18,26,27,28,31,32, వార్డుల్లో అధికారులతో కలిసి పర్యటించి సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలతో




మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వార్డుల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై సమీక్షించారు. వార్డులో నెలకొన్న సమస్యలపై ప్రజలతో ఫిర్యాదులు స్వీకరించి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆయా వార్డుల కౌన్సిలర్లు, వివిధ పార్టీల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# ఈనెల 10న నాగర్ కర్నూలు లో ఉచిత కంటి చికిత్స శిబిరం...



**నాగర్ కర్నూల్ ప్రజాబలం ప్రతినిధి:** జిల్లా ఆందత్వ నియంత్రణ సంస్థ ఆధ్వర్యం లో నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీ, రామకృష్ణ టాకీస్ రోడ్డు లో గల శోభ ఆప్టికల్ లో ఈనెల 10న బుధవారం నాడు ఉదయం 9గంటలకు ఉచిత కంటి చికిత్స శిబిరం నిర్వహిస్తున్నట్లు విశ్రాంత ఆప్తాలమిక్ ఆఫీసర్ బి.శివారెడ్డి తెలిపారు.ఈ శిబిరంలో రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి, క్యాటరాక్ట్ పోరగల వారినీ ప్రత్యేక అంబులెన్స్ ద్వారా లయన్ రాంరెడ్డి కంటి ఆసుపత్రి, ఎనుగొండ,మహబూబ్ నగర్ కి పంపించి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించనునట్లు తెలిపారు.రోగులకు ప్రభుత్వ ఆస్పత్రిలో ఉచితంగా రక్తపరీక్షలు,సాధారణ పరీక్షలు, ప్రతిరోజు నిర్వహిస్తారని తెలిపారు.శిబిరానికి వచ్చే ముందు ఆధార్ కార్డు,ఓటర్ కార్డ్, లేదా రేషన్ కార్డ్ జిరాక్స్ కాపీని వెంట తెచ్చుకోవాలని సూచించారు.మరిన్ని వివరాల కు 9440454284, 8106333324 నెంబర్ లలో

## ఎయిర్‌పోర్టులో విదేశీ ప్రయాణికుడికి ఎబోలా వైరస్ ?..



హైద్రాబాద్ జూన్4 : ఔవతీవఎయిర్‌పోర్టులో విదేశీ ప్రయాణికుడికి ఎబోలా వైరస్ హిస్టరీ ఉన్నట్లు గుర్తించారు. సూడాన్ దేశానికి చెందిన మహమ్మద్ అనే ప్రయాణికుడు శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్నాడు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్క్రీనింగ్‌లో ఈ ప్రయాణికుడికి గతంలో ఎబోలా వైరస్ హిస్టరీ ఉన్నట్లు గుర్తించారు. ఎబోలా లక్షణాలు ఉండటంతో అధికారులు ఆ వ్యక్తిని గాంధీ ఆసుపత్రి ఐసోలేషన్?కు తరలించారు. శాంపిల్స్? సేకరించి సీసీఎంబీ పంపించినట్లు గాంధీ ఆస్పత్రి వైద్యులు తెలిపారు.

# కర్ణంగూడను జిల్లాకు ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలి

## రైతులందరూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలి -- జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

## ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక గ్రామసభలో కలెక్టర్ పిలుపు



**రంగారెడ్డి జిల్లాప్రజాబలం ప్రతినిధి:** ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం ఇబ్రహీంపట్నం మండలం కర్ణంగూడ గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని గ్రామస్థులతో నేరుగా మమేకమయ్యారు. గ్రామాభివృద్ధి, వ్యవసాయం, పారిశుద్ధ్యం, విద్య, మౌలిక సదుపాయాలు, ఓటరు జాబితా పునర్వ్యమర్శ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ శాఖ అంచనాల ప్రకారం ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని తెలిపారు. వర్షాలు ఆలస్యంగా ప్రారంభమయ్యే పరిస్థితులు ఉన్నందున రైతులు వ్యవసాయ శాఖ సూచనల మేరకు పంటల ఎంపిక చేసుకోవాలని సూచించారు. అధిక నీటి అవసరమున్న వరి సాగుపై జాగ్రత్తగా నిర్ణయం తీసుకోవాలని పేర్కొన్నారు.

వర్షాకాలంలో నీటి కాలుష్యం, దోమల వ్యాప్తి, అంటువ్యాధుల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు. చెత్తాచెదారం పేరుకుపోకుండా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, ప్రతి కుటుంబం ఆరోగ్య రక్షణకు సహకరించాలని కోరారు.

వర్షాలు ప్రారంభమైన వెంటనే గ్రామంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని, ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను సంరక్షించే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని తెలిపారు.

ప్రతి ఇంటిలో తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని సూచించిన కలెక్టర్, తడి చెత్తతో సేంద్రియ ఎరువు తయారు చేయవచ్చని, పొడి చెత్తను రీసైక్లింగ్ ద్వారా తిరిగి వినియోగించవచ్చని తెలిపారు. గ్రామస్థుల అభ్యర్థన మేరకు చెత్త



సేకరణ డబ్బాలను అందజేస్తామని, వాటిని సక్రమంగా వినియోగించి జిల్లాకు ఆదర్శంగా నిలవాలని కోరారు. నెల రోజుల తర్వాత గ్రామంలోని ఘన వ్యర్థాల నిర్వహణ పరిస్థితిని పరిశీలిస్తామని స్పష్టం చేశారు.

గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంపోస్ట్ యూనిట్‌ను పూర్తి స్థాయిలో వినియోగించి సేంద్రియ వ్యర్థాలను ఎరువుగా మార్చాలని సంబంధిత అధికారులకు సూచించారు.

రైతులకు ఎరువుల పంపిణీ ప్రక్రియను మరింత పారదర్శకంగా, సులభతరంగా నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం మునుగోడు నియోజకవర్గంలో పైలట్ ప్రాజెక్టును అమలు చేస్తోందని అధికారులు వివరించారు. యూరియా, డీఏపీ తదితర ఎరువులను ప్రత్యేక మొబైల్ యాప్ ద్వారా మాత్రమే అందజేయనున్నట్లు తెలిపారు.

ఫార్మర్ రిజిస్ట్రేషన్‌కు యాప్‌ను అనుసంధానం చేసినందున రైతులు తప్పనిసరిగా నమోదు పూర్తి చేసుకోవాలని సూచించారు. భూమి విస్తీర్ణం, సాగు చేస్తున్న పంటల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని, తప్పుడు వివరాలు నమోదు చేస్తే ఎరువుల కేటాయింపులో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని హెచ్చరించారు.

కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టనున్న ప్రత్యేక ఓటరు జాబితా పునర్వ్యమర్శ కార్యక్రమంలో ప్రతి అర్హుడి పేరు నమోదు అయ్యేలా ప్రజలు సహకరించాలని కలెక్టర్ కోరారు. అవసరమైన ధ్రువపత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.

కర్ణంగూడ ప్రభుత్వ పాఠశాల పునఃప్రారంభానికి గ్రామస్థులు ముందుకు రావాలి

గ్రామంలో మూతపడిన ప్రాథమిక పాఠశాలను తిరిగి ప్రారంభించేందుకు గ్రామస్థులు సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. చిన్నారులను దూర ప్రాంతాలకు పంపకుండా గ్రామంలోనే విద్య అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పాఠశాలకు అవసరమైన పాఠ్యపుస్తకాలు, నోటుబుక్కులు, అల్పాహారం, మధ్యాహ్న భోజనం తదితర సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.

డీసీపీ నారాయణ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో పెరుగుతున్న వాహనాల సంఖ్యకు అనుగుణంగా ప్రజలు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. తాగి వాహనం నడపడం, ట్రిపుల్ రైడింగ్ వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా కుటుంబ పోషకులు ప్రాణాలు కోల్పోతున్నారని, కుటుంబ సభ్యులు భద్రతా నిబంధనలు పాటించేలా చూసుకోవాలని కోరారు. యువతలో మాదకద్రవ్యాల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాల వినియోగం గమనిస్తే వెంటనే డయల్-100 ద్వారా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తిరుమల రెడ్డి, ఉపసర్పంచ్, జిల్లా పంచాయతీ అధికారి సురేశ్ మోహన్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సురేష్, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, గ్రామ పెద్దలు, మహిళలు, రైతులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# దక్షిణ రేంజ్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం




**ఏటూరునాగారం డివిజన్ ప్రజాబలం ప్రతినిధి జూన్ 04** గురువారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఏటూరునాగారం దక్షిణం రేంజ్ ఆధ్వర్యంలో స్థానిక జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో నిర్వహించిన వ్యాస రచన పోటీలో ప్రథమ బహుమతి కె. శ్రీనిధి ద్వితీయ బహుమతి డి మధు ప్రియా పొందిన వారికి ఏటూరునాగారం డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ హాట్కర్ రమేష్, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ సిహెచ్.నారాయణ .సెక్షన్ ఆఫీసర్ శోభరాణి, బీట్ ఆఫీసర్ దయానంద్, పవన్, జ్యోస్నా. బేస్ క్యాంప్ సిబ్బంది. హరీష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ముఖ్యంగా నేటి భావి తరాల బాధ్యత అని పేర్కొంటూ మొక్కలను ప్రతి ఒక్కరు పెంచేలా అవగాహన కల్పించవలసిందిగా విద్యార్థులను కోరారు.

# ప్రశ్నించే గొంతు రాంబాబు ని గెలిపించాలి

# మాజీ మంత్రి హరీశ్ రావు



HMWS&SB జరిగే ఎన్నికల్లో గెలిచేది మన యూనియనే

గెలిచే ధైర్యమే ఉంటే కిరికిర పెట్టరు. బాణం గుర్తు మార్చే ప్రయత్నం చేసి ఫెయిల్ అయ్యారు.

గుర్తు ఏదైనా ఓటు వేయాల్సింది కార్మికుడే కదా

బాణమైనా, చక్రమైనా ఎగిరేది గులాబీ జెండానే

ప్రజా పాలన అని ఊదర గొట్టడం తప్ప చేస్తున్నదేం లేదు

ప్రజా పాలన కాదు, ప్రజలను వంచించిన పాలన

రెండున్నరేండ్లు అయ్యింది ఏం చేసారు

పీఆర్సీ, పెండింగ్ డీఏలు ఇస్తం అన్నరు దిక్కులేదు

వస్తదా రాదా చెప్పని పరిస్థితి

జూన్ 2నాడు ఉద్యోగులు ఆశగా ఎదురు చూసారు పీఆర్సీ కోసం

కానీ రేవంత్ రెడ్డి నిరాశ మిగిల్చిండు.

ఆరు డీఏలు పెండింగ్ పెట్టిన ప్రభుత్వం ఈ కాంగ్రెస్ మాత్రమే

ఆశాలు, అంగన్ వాడీలు, ఆర్టీసీ కార్మికులకు, జిహెచ్ఎంసీ కార్మికులు, సింగరేణి కార్మికులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదు

మోసమే కాంగ్రెస్ నైజం, అన్ని వర్గాలను మోసం చేసింది కాంగ్రెస్

బుద్ధి చెప్పాలంటే రాంబాబును గెలిపించాలి.

ప్రశ్నించే గొంతు రాంబాబు

రాంబాబు ఉన్నడంటే బిఆర్ఎస్ పార్టీ మొత్తం మీ వెనుక ఉన్నట్లే

650 మందిని రెగ్యులరైజ్ చేసాం, వందల మందికి ప్రమోషన్లు ఇచ్చాం

రాంబాబు గారిని గెలిపిస్తే, మీ సమస్యలకు మేం అండగా ఉంటాం

పటాన్ చెరులో సిగాచి పరిశ్రమలో 60,70 మంది చనిపోతే రేవంత్, మంత్రి వివేక్ వెళ్లి కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా ఇస్తం అన్నరు.

ఏడాది గడిచింది రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు

ముఖ్యమంత్రి వచ్చి కోటి ఇస్తానని మాట తప్పాడు

రుణమాఫీ చేస్తమని మాట తప్పిండు

45 రోజుల్లో రైతు బంధు అకౌంట్లలో వేస్తం అన్నడు

రేవంతు రెడ్డికి శాపం ఉన్నట్లు ఉంది, చెప్పింది చేయడు.

మొన్న మంత్రులందరు వచ్చి సినిమా షో చేసి వెళ్లారు

కార్మికులకు న్యాయం జరిగేలా పోరాటం చేస్తం

జలమండలి ఏరియా పెరిగింది కానీ, ఉద్యోగుల భర్తీ లేదు

కనీసం ఔట్ సోర్సింగ్ లో కూడా తీసుకోవడం లేదు

పని భారంతో కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నరు.

కాంగ్రెస్ పోవాలి కేసీఆర్ రావాలి అనే నినాదం మార్మోగుతున్నది

దేవుళ్ల మీద ఒట్లు పెట్టి మోసం చేసినోడు కార్మికులను కూడా మోసం చేస్తడు

కార్మికులు ఆలోచించి ఓటు వేయాలి, రాంబాబును గెలిపించాలని కోరుతున్నాం.

# చార్మినార్ చెంత కేటీఆర్ సందడి..

## నిమ్రా కేఫ్‌లో ఇరానీ చాయ్, ఉస్మానియా బిస్కెట్ల రుచి చూసిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్.

హైదరాబాద్ పాతబస్తీ సంస్కృతికి అద్దం పట్టే ఇరానీ చాయ్ రుచిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.రామారావు (కేటీఆర్) ఆస్వాదించారు. పాతబస్తీ పర్యటనకు వెళ్లిన ఆయన చార్మినార్‌కు ఆనుకుని ఉండే ప్రసిద్ధ





'నిమ్రా కేఫ్ అండ్ బేకరీ'ని గురువారం సందర్శించారు.

ఈ సందర్భంగా కేటీఆర్ ట్విట్టర్ (ఎక్స్) వేదికగా స్పందిస్తూ.. "హైదరాబాద్ పాతబస్తీకి వెళ్లినప్పుడు అక్కడి ఇరానీ చాయ్ తాగకపోతే ఆ పర్యటనకు సంపూర్ణత్వమే ఉండదు. చార్మినార్ పక్కనే ఉన్న ప్రముఖ నిమ్రా కేఫ్‌ను సందర్శించి, ఇక్కడి రుచికరమైన ఉస్మానియా బిస్కెట్లు, ఇరానీ చాయ్‌ని ఆస్వాదించాను" అని పేర్కొన్నారు.

కేఫ్ సందర్శనకు వచ్చిన కేటీఆర్‌కు నిమ్రా బేకరీ అధినేత, యువ పారిశ్రామికవేత్త అస్లాం బిన్ అబూద్ సాదర స్వాగతం పలికారు. తమకు ఎంతో ఆప్యాయంగా ఆతిథ్యం ఇచ్చినందుకు అస్లాం బిన్ అబూద్‌తో పాటు కేఫ్ సిబ్బంది అందరికీ కేటీఆర్ ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కేటీఆర్ పాతబస్తీ రాకతో చార్మినార్ పరిసర ప్రాంతాల్లో సందడి నెలకొంది.

# జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా రవాణా అధికారి, ముఖ్య ప్రణాళిక అధికారి



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి జూన్ 4 ములుగు** ములుగు జిల్లాలో జిల్లా రవాణా అధికారిగా బాధ్యతలు స్వీకరించిన ఠాకూర్ ఈశ్వర్ సింగ్, ములుగు జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారిగా అదనపు బాధ్యతలు స్వీకరించిన బి. సత్యనారాయణ రెడ్డి గురువారం జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావును కలెక్టరేట్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తమ శాఖల పరిధిలో విధులను నిర్వహించి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళికతోనే వార్డుల సమగ్ర అభివృద్ధి: జిల్లా కలెక్టర్ రాజర్షి షా




**ఆదిలాబాద్ప్రజాబలం ప్రతినిధి:** జూన్ 4, 2026బిఆదిలాబాద్: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక" ద్వారానే పట్టణాల్లోని ప్రతీ వార్డు సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక లో భాగంగా గురువారం పట్టణంలోని 45వ వార్డు భుక్తాపూర్ కాలనీలో నిర్వహించిన వార్డు సభకు మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వార్డుల్లో నెలకొన్న డ్రైనేజీ, తాగునీరు, వీధి దీపాలు, అంతర్గత రహదారులు, పారిశుధ్య సమస్యలను త్వరితగతిన గుర్తించి, వాటి పరిష్కారానికి తగిన ప్రణాళికలతో నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. వార్డు ప్రజల అవసరాలకు అనుగుణంగా అధికారులు ప్రగతి ప్రణాళికలను సిద్ధం చేయాలని ఆదేశించారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు.
మునిసిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల్లో స్థానిక ప్రజలు భాగస్వాములు కావాలని, అప్పుడే వార్డులను ఆదర్శవంతంగా తీర్చిదిద్దడం సాధ్యమవుతుందన్నారు.
అనంతరం వేసవి శిక్షణ శిభిరం స్విమ్మింగ్ పోటీలలో రెండవ బహుమతి పొందిన మునిసిపల్ చైర్ పర్సన్ దంపతుల కుమార్తె బండారి అమితకు కలెక్టర్ ప్రశంస పత్రాన్ని అందజేసి అభినందించారు.
ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, డీఈఓ మాధవి, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, వార్డ్ ప్రత్యేక అధికారి నిహారిక, వివిధ శాఖల జిల్లా అధికారులు, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికే వార్డు సభలు – చైర్మన్ యూనుస్, కమిషనర్ ప్రభాకర్



**జహీరాబాద్, జూన్ 4 ప్రజా బలం ప్రతినిధి:** జహీరాబాద్ మున్సిపల్ పరిధిలో ప్రజల సమస్యలను పరిష్కరించేందుకే వార్డుల వారీగా సభలు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ ప్రభాకర్, చైర్మన్ యూనుస్ పేర్కొన్నారు. వార్డు సభల్లో భాగంగా మున్సిపల్ పరిధిలోని 1,16,17,18,26,27,28,31,32, వార్డుల్లో అధికారులతో కలిసి పర్యటించి సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వార్డుల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై సమీక్షించారు. వార్డులో నెలకొన్న సమస్యలపై ప్రజలతో ఫిర్యాదులు స్వీకరించి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆయా వార్డుల కౌన్సిలర్లు, వివిధ పార్టీల నాయకులు ప్రజలు పాల్గొన్నారు



# గంజాయిని తరలిస్తున్న వ్యక్తులను పట్టుకున్న పోలీసులు



**ఏటూరు నాగారం డివిజన్ ప్రజాబలం ప్రతినిధి జూన్ 04**ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలోని జీడి వాగు వద్దవిశ్వసనీయ సమాచారం ప్రకారం. ఏటూరునాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ అనుముల శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఎస్సై బి మహేష్ పి సీ లు హరీష్ చంద్రమోహన్ సదానందం సుధాకర్ మహేందర్ తో కలిసి జీడి వద్ద సంఘటన స్థలానికి చేరుకున్నారు అక్కడ నల్ల రంగు బజాజ్ ప్లాటినా మోటార్ సైకిల్ పై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మొండిగుంట మండలం మల్లెల మడుగు గ్రామం కు చెందిన నల్లగట్ల సురేంద్ర కుమార్ అదే జిల్లా అదే
మండలానికి చెందిన బండ్ల సాయి అనే ఇద్దరు వ్యక్తులు మహారాష్ట్రలోని సిరివంచ వైపు అసిస్ లిక్విడ్ గంజాయిని విక్రయించడానికి తరలిస్తున్న క్రమంలో జీడిబాగు వద్ద పోలీసులు అడ్డగించి పట్టుకున్నారు ఈ మేరకు నిందితులను విచారించగా ఒడిస్సా రాష్ట్రంలోని కుమ్మర మానూరు నివాసి రాజు నాయక్ అనే వ్యక్తి నుండి లిక్విడ్ గంజాయిని కొనుగోలు చేశామని దీనిని అమ్మడానికి తీసుకెళ్తున్నామని వారు అన్నారు వీరి నుండి కిలో లిక్విడ్ గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు దీని విలువ. 12 లక్షల 25 వేల రూపాయలు విలువ ఉంటుందని సిఐ అన్నారు
వీరి వద్ద నుంచి 1 కేజీ గంజాయి ,2 బజాజ్ ప్లాటినా బండి ,రెండు మొబైల్ స్వాధీనం చేసుకుని వీరిని రిమాండ్ పంపుతున్నట్లు స్థానిక సీఐ విలేకరుల ముందు హాజరు పరిచారు

# వైద్య సేవల విషయంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే కఠిన చర్యలు...

## మునిపల్లి,కంకోల్ పీహెచ్‌సీలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 04(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:** మునిపల్లి/జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందేలా అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. కె. లలితాదేవి సూచించారు,గురువారం నాడు మునిపల్లి మరియు కంకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు,ఈ సందర్భంగా ఆరోగ్య సిబ్బంది విధులకు సమయానికి హాజరవుతున్నారా లేదా అనే అంశాన్ని అటెండెన్స్ రిజిస్టర్లను పరిశీలించి సిబ్బందితో మాట్లాడి తెలుసుకున్నారు,అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని వివిధ విభాగాలను సందర్శించి






పరిశీలించారు,ఆయా ఆరోగ్య కేంద్రాలను అందుబాటులో ఉన్న మందుల నిల్వలను తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో, గడువు ముగిసిన (ఎక్స్‌పైరీ) మందులు ఎట్టి పరిస్థితుల్లోనూ నిల్వ ఉంచరాదని ఆదేశించారు,రోగులకు అవసరమైన మందులను ఉచితంగా సకాలంలో అందించాలని, వైద్య సేవల విషయంలో నిర్లక్ష్యం ప్రదర్శించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు,వైద్యులు సిబ్బంది సమయం పాలనపాటించాలని స్పష్టం చేశారు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, అందుకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఆమె పేర్కొన్నారు. మధ్యాహ్నం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో వైద్య అధికారుల మీటింగ్ లో ప్రజలకు అందిస్తున్న కార్యక్రమాలను గురించి రివ్యూ చేశారు. అధికారులు అందరూ క్షేత్రస్థాయిలో ఉండి ప్రజలకు ఆరోగ్య సేవలు అందించి వైద్య ఆరోగ్య శాఖకు మంచి పేరు తేవాలని కోరారు.

# జూన్ 9న జాబ్ మేళా నిర్వహణ :జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం.రాజశేఖర్



**?పెద్దపల్లి, జూన్ – 04, ప్రజాబలం ప్రతినిధి** :?జిల్లాలోని నిరుద్యోగ యువతకు స్పందన స్ఫూర్తి ఫైనాన్షియల్ లిమిటెడ్ కంపెనీలో ఉద్యోగాలు కల్పించుటకు జూన్ 9 మంగళవారం రోజున జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం.రాజశేఖర్ గురువారం తెలిపారు. స్పందన స్ఫూర్తి ఫైనాన్షియల్ లిమిటెడ్ సంస్థలో 30 ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, లోన్ ఆఫీసర్, కస్టమర్ రిలేషన్ అసోసియేట్, పోస్టులు పెద్దపల్లి, కరీంనగర్, మంచిర్యాల్, హుజరాబాద్, జనగాం, నల్గొండ, మిర్యాలగూడ, సూర్యాపేట, నర్సంపేట్, పరకాల, మహబూబాబాద్, నిజామాబాద్, ఆదిలాబాద్, బోధన్, ఇచ్చోడా ఆర్మూర్, నిర్మల్, ప్రాంతాలలో ఖాళీలు ఉన్నాయని తెలిపారు. విద్యార్హతలు ఇంటర్ ఆపై పూర్తి చేసినవారు ఫ్రెష్, పని అనుభవం కలిగిన అభ్యర్థులు అర్హులని, 19 సంవత్సరాల నుండి 25 సంవత్సరాల వయస్సు ఉండాలని, ఆసక్తి గల అభ్యర్థులు జూన్ 09 మంగళవారం రోజున ఉదయం 11 గంటలకు రెజ్యూమ్, ఎడ్యుకేషన్ సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలతో పెద్దపల్లిలోని సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయం, మొదటి అంతస్తు, రూమ్ నెంబర్. 233, హాజరై తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 8985336947, 8121262441 నెంబర్లను సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి పేర్కొన్నారు.

# జూన్ 15 డెడ్ లైన్...

హైదరాబాద్, జూన్ 4 తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూటు మార్చారు. ఇప్పటి వరకూ కేంద్ర ప్రభుత్వంలో అధికారంలో ఉన్న బీజేపీ పట్ల మెతక వైఖరిని రేవంత్ అవలంబిస్తున్నారన్న అభిప్రాయం ఉండేది. కానీ రానున్న ఏ ఎన్నికల్లోనైనా బీజేపీ తనకు ప్రధాన ప్రత్యర్థిగా భావించిన రేవంత్ రెడ్డి ఆ పార్టీ విషయంలో దూకుడుగా వెళ్లాలని నిర్ణయించినట్లు కనపడుతుంది. రాష్ట్ర నేతలనే తన టార్గెట్ చేసినా నేరుగా కేంద్ర ప్రభుత్వాన్ని తాకేలా రేవంత్ రెడ్డి ఇటీవల చేసిన వ్యాఖ్యలు ఒకింత రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమయ్యాయి. దీంతో పాటు కేంద్ర ప్రభుత్వానికి డెడ్ లైన్ విధించడం కూడా హాట్ టాపిక్ గా మారిందని రాజకీయ విశ్లేషకులు సయితం అభిప్రాయపడుతున్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదిలాబాద్ జిల్లాలో బీజేపీ నేతలకు హెచ్చరిక జారీ చేశారు. పోలవరం కోసం ఏడు తెలంగాణ మండలాలను ఆంధ్రప్రదేశ్ లో కలిపారని, తుమ్మిడిహెట్టి కోసం మహారాష్ట్ర భూములను రెండు వేల ఎకరాలు ఇవ్వలేరా అంటూ మహారాష్ట్రలో ఉన్న బీజేపీ సర్కార్ ను రేవంత్ రెడ్డి నిలదీశారు. ఎన్ని లేఖలు రాసినా మహారాష్ట్ర సీఎం స్పందించడం లేదంటూ తప్పంతా బీజేపీదేనంటూ ఆ పార్టీపై విరుచుకుపడ్డారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com